# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 23-1-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 152 పేజీలు: 8 వెల: రూ.1/-


## జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడికి కుట్ర!

న్యూఢిల్లీ , జనవరి 22: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద దాడికి కుట్ర జరుగుతున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. జనవరి 26కు ముందే దాడులకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలకు పక్కా సమాచారం అందింది. పుల్వామా ఆపిల్ తోటల్లో దాడికి 8 మంది ఉగ్రవాదులు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

8 మంది ఉగ్రవాదుల్లో ఇద్దరు ఆత్మాహుతి దళాలుగా ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి.

జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్రవాదుల మధ్య సమావేశం జరిగినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. సోపియాన్‌లోని ఆర్మీ క్యాంప్‌పై కూడా ఉగ్రవాదులు దాడులు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లోని ఆర్మీ భద్రతా దళాలను కేంద్ర హోంశాఖ అప్రమత్తం చేసింది.

## అన్ని మతాలు సమానం

### అందుకే భారత్ లౌకిక దేశం: రాజ్‌నాథ్

న్యూఢిల్లీ,జనవరి22(ఆర్ఎన్ఎ): అన్ని మతాలూ సమానమని భారతీయ విలువలు ప్రభోదిస్తాయని, అందుకే భారత్ లౌకిక దేశంలా కొనసాగుతోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. భారత్ ఎన్నడూ పాకిస్తాన్ వంటి మత రాజ్యం కాబోదని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఎన్‌సీసీ రిపబ్లిక్ డే క్యాంప్‌ను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ మత ప్రాతిపదికన భారత్‌లో వివక్ష ఉండదని, అలా ఎందుకు ఉండాలని ఆయన ప్రశ్నించారు. పొరుగు దేశం పాకిస్తాన్ తమది మతపరమైన దేశమని ప్రకటించిందని భారత్ అలా ఎన్నడూ చేయబోదని అన్నారు. అమెరికా సైతం మత రాజ్యమేనని, భారత్ మాత్రం మత పోకడలు లేని దేశమని చెబుతూ దేశం లోపల నివసించే వారంతా ఒకే కుటుంబంలో భాగమని మనం భావిస్తామని అన్నారు. ప్రపంచంలో నివసిస్తున్న వారంతా ఒకే కుటుంబమని ఆయన చెప్పుకొచ్చారు. భారత్ ఎప్పుడూ హిందూ లేదా సిక్కు, బౌద్ధం తమ మతమని ప్రకటించదని, అన్ని మతాల ప్రజలూ ఇక్కడ నివసిస్తారని అన్నారు. మనది వసుధైక కుటుంబ నినాదమని, ఈ సందేశాన్ని ఇక్కడ నుంచి యావత్ ప్రపంచానికి చాటాలని పిలుపు ఇచ్చారు.

## తల్లీ,తనయుడి దారుణ హత్య

### దుండగుల కోసం పోలీసుల గాలింపు

న్యూఢిల్లీ,జనవరి22(ఆర్ఎన్ఎ): తల్లి, తనయుడిని హత్య చేసిన సంఘటన ఉత్తర ఢిల్లీలోని జహంగీర్ పూర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. పూజా (36) అనే మహిళ భర్త చనిపోవడంతో తన కుమారుడు హర్షాతో (12) కలిసి కె బ్లాక్‌లో నివసిస్తోంది. ఆమె ఒక ప్రైవేటు కంపెనీలో పని చేస్తూ జీవనం సాగిస్తోంది. పూజా ఫ్లాట్ నుంచి దుర్వాసన రావడంతో పోలీసులకు పొరుగువారు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని డోర్ లాక్ ఓపెన్ చేసి లోపలికి వెళ్లారు. రెండు మృతదేహాలు బెడ్‌రూమ్‌లో పడి ఉన్నాయి.

గుర్తు తెలియన వ్యక్తులు తల్లిని చంపిన తరువాత కుమారుడు హత్య వివరాలు బయటకు చెబుతాడనే అనుమానంతో ఆమె తనయుడిని కూడా దుండగులు హత్య చేసినట్టు పోలీసులు భావిస్తున్నారు.

జంట హత్యలు మూడు రోజుల క్రితం జరిగినట్టు పోలీసులు తెలిపారు.

పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాలను బాబు జగ్జీవన్ రామ్ ఆస్పత్రికి తరలించారు. మృతుల బంధువులకు సమాచారం ఇచ్చారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది. జహంగీర్ పూర్ లో డబుల్ మర్డర్ కలకలం సృష్టిస్తోంది.

## బుర్కినాఫాసోలో ఉగ్ర దాడి 36 మంది పౌరులు దుర్మరణం

బుర్కినాఫాసో,జనవరి22(ఆర్ఎన్ఎ): పశ్చిమాఫ్రికా దేశం బుర్కినాఫాసోలో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. టెర్రరిస్టుల దాడుల్లో దాదాపు 36 మంది పౌరులు మరణించినట్లు అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. నగ్రావోగో ప్రాంతంలోని ఓ మార్కెట్‌పై దాడి జరిపి... తగలబెట్టడం ద్వారా ముష్కరులు ఈ ఘాతుకానికి ఒడిగట్టారు. అనంతరం పక్కనే ఉన్న గ్రామంలోకి వెళ్లి మరో నలుగురిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మొత్తం 36 మందిని పొట్టనబెట్టుకున్నారు. ఈ దాడుల్లో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రభుత్వం ఈ చర్యను తీవ్రంగా ఖండించింది. ముష్కరమూకల ఏరివేత కోసం జరుగుతన్న పోరులో ప్రజలు సహకరించాలని అభ్యర్థించింది. అర్హులైన యువకులకు ఆయుధాలు ఇచ్చి వారిని ఈ పోరులో భాగం చేసేందుకు సంబంధించిన ఓ బిల్లుకు అక్కడి పార్లమెంటు మంగళవారం ఆమోదం తెలిపింది. గత నెల బుర్కినావిసోలో జరిగిన మరో దాడిలో కనీసం 35మంది పౌరులు మరణించిన విషయం తెలిసిందే. గత నాలుగు సంవత్సరాలుగా ఇక్కడ ఇస్లామిక్ ఉగ్రవాదులు పంజా విసురుతున్నారు. దీంతో రంగంలోకి దిగిన ఫ్రాన్స్ సైన్యం.. ఉగ్రవాద ముఠాలు స్వాధీనం చేసుకున్న అనేక ప్రాంతాల్ని తిరిగి సొంతం చేసుకునేందుకు అక్కడి ప్రభుత్వానికి సహకరిస్తోంది. ఈ క్రమంలో బుర్కినాఫాసో సైన్యానికి ఇటు ఫ్రాన్స్, అటు అమెరికా శిక్షణ ఇస్తున్నాయి.

## ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్

### మందకొడిగా ఓటింగ్ ప్రారంభం
### ఓటేసిన మంత్రులు, నేతలు, అధికారులు
### పలుచోట్ల పార్టీల మధ్య స్వల్ప ఘర్షణలు
### కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్న అధికారులు

హైదరాబాద్,జనవరి22(ఆర్ఎన్ఎ): తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగు తున్నది. ఆయా మున్సిపాలిటీల్లో మందకొడిగా పోలింగ్ సాగుతోంది. స్వల్ప ఘటనలు మినహా పోలింగ్ ఉదయం సాఫీగా మొదలయ్యింది. ఓటర్లకు బొట్టుపెట్టి అధికారులు ఆహ్వానించడం విశేషం. అనేక జిల్లాల్లో అధికారులు,మంత్రులు, నేతలు తమ ఓటుమక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. 9 కార్పొరేషన్లు, 120 మున్సిపాలిటీల్లో సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. 9 కార్పొరేషన్లలో 1,586 పోలింగ్ కేంద్రాలు, 120 మున్సిపాలిటీల్లో 6,325 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తం 53 లక్షల 36 వేల 605 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 26 లక్షల 71 వేల 694 మంది పురుష ఓటర్లు కాగా 26 లక్షల 64 వేల 557 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 354 మంది ఉన్నారు. రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 6 లక్షల 40 వేల మంది ఓటర్లు ఉండగా అత్యల్పంగా జనగామ జిల్లాలో 39,720 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. ఎన్నికల విధుల్లో 44 వేల మంది సిబ్బంది పాల్గొంటున్నారు. దొంగ ఓట్లను అరికట్టడానికి దేశంలోనే మొదటిసారిగా ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌ను అధికారులు వినియోగి స్తున్నారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆయా మున్సిపాలిటీల పరిధిలో ఓటేశారు.

#### ఓటేసిన పలువురు మంత్రులు

సూర్యాపేట మున్సిపాలిటీలో మంత్రి జగదీష్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసివెళ్లి ఓటేశారు. అదేవిధంగా వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. హైస్కూల్‌లో ఎమ్మెల్యే దివాకర్ రావు, పరిగిలోని 14వ వార్డులో ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి, ఆర్మూర్‌లో ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ జీవన్‌రెడ్డి, నల్లగొండ జిల్లా హాలియాలో ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య, ఎమ్మెల్సీ రాజేశ్వరరావు తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉన్నతాధికారులు ఆయా మున్సిపాలిటీ పరిధిలో తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు.

#### ఓటు హక్కు వినియోగించుకున్న అధికారులు

ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 142 పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ దివ్య, ఎస్పీ విష్ణు వారియర్, వనపర్తిలోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి, సంగారెడ్డిలో కలెక్టర్ మనుమంతరావు, నిజామాబాద్‌లో ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏసీపీలు శ్రీనాథ్‌రెడ్డి, సీతారెడ్డిలు పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఏకగ్రీవమైన వార్డులు, డివిజన్లను మినహాయించి మిగతా వాటికి పోలింగ్ జరుగుతోంది. ఒక్క కరీంనగర్ కార్పొరేషన్లో మాత్రం ఈనెల 24న పోలింగ్ జరగనుంది. మొత్తంగా మునిసిపల్ ఎన్నికల్లో 7,981 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో 53,50,255 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

#### ఓటేసిన షబ్బీర్ దంపతులు

మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో మాజీ మంత్రి షబ్బీర్ అలీ సతీసమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కేంద్రంలోని 48వ వార్డు 125వ పోలింగ్ బూత్‌లో ఓటర్లతో కలిసి క్యూలైన్లో నిలబడి షబ్బీర్ అలీ ఓటు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సాగుతున్నాయన్నారు. కామారెడ్డి మున్సిపాలిటీలో ఒక్కొక్క వ్యక్తికి రెండు,మూడు ఓట్లు సృష్టించారని ఆరోపించారు. బోగస్ ఓట్లు చాలా ఉన్నాయని ఇది వరకే చెప్పానన్నారు. డబుల్ ఓట్లు వేస్తే చర్యలు ఉంటాయని ఎన్నికల కమిషన్ ఈరోజు పత్రికలకు ప్రకటన విడుదల చేసిందని... మూడు రోజుల ముందు ఈ ప్రకటన విడుదల చేయాల్సిందని షబ్బీర్ అలీ అన్నారు

#### దొంగ ఓట్లు వేసేందుకు యత్నం

రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ 8వ వార్డులో నకిలీ ఓటర్ కార్డులతో దొంగ ఓట్లు వేసేందుకు ఇద్దరు వ్యక్తులు యత్నించారు. వారిని గుర్తించిన కాంగ్రెస్ నేతలు ఇద్దరిని పట్టుకుని చితకబాదారు. టీఆర్ఎస్ నాయకుడు నాగార్జున ఓటుకు మూడు వేలు ఇస్తానని మాట్లాడినట్లు తెలుస్తోంది. దీంతో మొత్తం 70 దొంగ ఓట్లు వేసేందుకు యువకులు పోలింగ్ కేంద్రానికి వచ్చినట్లు సమాచారం.

#### బోడుప్పల్‌లో ఘర్షణ... వర్ధన్నపేటలో తోపులాట

బోడుప్పల్‌లో కాంగ్రెస్, టీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరు వర్గాలనూ పోలీసులు చెదరగొట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి పోలింగ్ స్టేషన్ వద్ద డబ్బులు పంచుతున్నాడని టీఆర్ఎస్ అభ్యర్థి జడిగే రమేష్ యాదవ్ ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు తనపైకి దౌర్జన్యానికి దిగుతున్నారని ఆయన ఆరోపిస్తున్నారు. కొంపల్లిలో పోలింగ్ ప్రశాంతంగా మొదలయ్యింది.

బుధవారం ఉదయం నుంచే ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలవద్దకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. కొంపల్లిలో 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ మున్సిపాలిటి పరిధిలో మొత్తం 18 వార్డులు ఉండగా 81 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 24వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తొలిసారిగా తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఫేస్ రికగ్నైజింగ్ యాప్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకువచ్చింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేట డీసీ తండా 6వ వార్డ్ పోలింగ్ కేంద్రం వద్ద టీఆర్ఎస్... కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట జరిగింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను చెల్లాచెదురు చేసి, ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.



సూర్యాపేటలో కుటుంబ సభ్యులతో కలసి ఓటేసిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి



ఓటు హక్కు వినియోగించుకున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

## పౌరచట్టంపై కేంద్రానికి సుప్రీంలో ఊరట

### చట్టం అమలుపై స్టే ఇచ్చేందుకు నిరాకరణ
### ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేస్తే సుప్రీం నిర్ణయం
### కేంద్రానికి నోటీసులు జారీ
### ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వరాదని హైకోర్టులకు ఆదేశం

న్యూఢిల్లీ,జనవరి22(ఆర్ఎన్ఎ): వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై స్టే విధించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ), జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్పీఆర్)పై కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వీటి అమలుపై స్టే ఇచ్చేందుకు సర్వోన్నత ధర్మాసనం నిరాకరించింది. సీఏఏకి సంబంధించిన పిటిషన్లను విచారించేందుకు రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేస్తామని పేర్కొంది. ఐదు వారాల తర్వాత రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యవహారంపై మధ్యంతర ఉత్తర్వులు ఇస్తుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిన్ ఎన్ఏ బాబ్డే నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై నాలుగు వారాల్లోగా స్పందించాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కేంద్రం వాదనను వినకుండా సీఏఏపై స్టే ఉత్తర్వులు ఇవ్వబోమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సీఏఏను వ్యతిరేకిస్తూ దాఖలైన 140 పిటిషన్లపై ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తుందని కోర్టు తెలిపింది. సీఏఏ రాజ్యాంగబద్ధతను ప్రశ్నిస్తూ దాఖలైన 143 పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఏ బాబ్డే నేతృత్వంలోని బెంచ్ విచారణకు స్వీకరించింది. సీఏఏపై విచారణ నేపథ్యంలో పెద్దసంఖ్యలో ప్రజలు తరలివస్తున్న క్రమంలో తాము ఛాంబర్స్‌లో వాదనలు వింటామని, న్యాయవాదులు ఛాంబర్లకు రావచ్చని ప్రధాన న్యాయమూర్తి బాబ్డే సూచించారు. కాగా కేంద్రం తరపున హాజరైన అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ తన వాదనలను వినిపిస్తూ సీఏఏపై దాఖలైన 143 పిటిషన్లలో 60 పిటిషన్‌లకు సంబంధించిన కాపీలను

ప్రభుత్వానికి అందించారని, తమకు కాపీలు ఇవ్వని పిటిషన్లపై స్పందించేందుకు ప్రభుత్వానికి తగినంత సమయం ఇవ్వాలని కోరారు. మరోవైపు సీఏఏపై నిలుపుదల ఉత్తర్వులు ఇవ్వాలని, జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్‌పీఆర్)లను కొంతకాలం పాటు వాయిదా వేయాలని పిటిషనర్ల తరపు న్యాయవాది కపిల్ సిబల్ కోర్టును కోరారు. కేంద్రం తరపు న్యాయవాది వేణుగోపాల్ ఆరు వారాల సమయం కోరడంతో న్యాయవాది కపిల్ సిబల్ అభ్యంతరం తెలిపారు. అసోం, త్రిపుర పిటిషన్లను కలిపి వింటామన్న ధర్మాసనం.. వీటిపై సహకరించాల్సిందిగా కపిల్ సిబల్‌ను కోరింది. కాగా కేంద్ర ప్రభుత్వంతో పాటు మొత్తం పిటిషనర్లందరికీ సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. సీఏఏపై ముందు సుప్రీంకోర్టులో విచారణ కోరదల్చుకున్న అన్ని అంశాలను సమర్పించాలని ఆదేశించింది. కాగా సీఏఏపై ప్రస్తుతం ఎలాంటి ఆదేశాలూ జారీ చేయరాదంటూ ఈ సందర్భంగా సుప్రీంకోర్టు అన్ని హైకోర్టులకు సూచించింది.

## క్రమంగా తగ్గుతున్న చలి

### పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,జనవరి22(ఆర్ఎన్ఎ): గతేడాదితో పోలిస్తే ఈ యేడు చలి బాగా తగ్గడమే గాకుండా అప్పుడే ఉష్ణోగ్రతు పెరుగుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు, రాత్రి పూట చలి తగ్గుతోంది. కొన్నిరోజులు చలిగాలులు వీచినట్టే కనిపించినా చాలారోజులు గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణస్థాయిలో నమోదయ్యాయి. చలి వాతావరణం కంటే పొడి వాతావరణమే ఎక్కువగా కనిపించింది. కొన్ని ప్రాంతాల్లో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సగటును మించి నమోదవుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని చోట్ల రాత్రిపూట కేవలం ఐదురోజులు మాత్రమే 5 నుంచి 7 డిగ్రీల సెల్సియస్ వరకు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగతా రోజుల్లో 11 నుంచి 12 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు14 నుంచి 24 డిగ్రీల వరకు నమోదయ్యాయి.

బంగాళాఖాతం నుంచి తేమగాలుల జోరుతో మేఘాలు ఏర్పడి చలితీవ్రత తగ్గుతున్నదని వాతావరణశాఖ అధికారులు చెప్తున్నారు. గత ఏడాది ఉత్తరాది నుంచి వచ్చిన శీతలగాలులు ఉత్తర, దక్షిణ తెలంగాణలోని చాలా ప్రాంతాలను వణికించాయి. దాదాపు 20 రోజులపాటు చలిగాలుల ప్రభావం కనిపించింది. కానీ ఈసారి డిసెంబర్ 29న మాత్రమే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొన్నిప్రాంతాల్లో చలిగాలులు ప్రభావం చూపాయి. ఈ సీజన్‌లో ఒకట్రెండు రోజులు తప్ప, అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదుకాలేదు.

రాష్ట్రవ్యాప్తంగా చలికాలంలో రాత్రిపూట కనిష్ఠ, పగలు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు ఎక్కువే నమోదయ్యాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి చెప్పారు. కొన్నిచోట్ల 5 నుంచి 6 డిగ్రీల సెల్సియస్ ఎక్కువ కూడా నమోదయ్యాయని తెలిపారు.

గత పదేండ్లలో ఎన్నడూ లేనివిధంగా కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదైనట్టు వాతావరణశాఖ రికార్డుల ద్వారా తెలుస్తున్నది.

ప్రస్తుతం కొన్నిరోజులు తూర్పు, ఈశాన్యం, నైరుతి నుంచి చలిగాలులు తక్కువ వేగంతో వీస్తుండగా మరికొన్ని రోజులు ఆగ్నేయదిశగా బంగాళాఖాతం వైపు నుంచి తేమగాలులు వీస్తున్నాయి.

## ఢిల్లీని కమ్ముకున్న పొగమంచు

న్యూఢిల్లీ,జనవరి22(ఆర్ఎన్ఎ): దేశ రాజధాని ఢిల్లీలో పోగమంచు కప్పేసింది. దీంతో విమానలు, రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మంచు కారణాంగా ఐదు విమానలను దారిమళ్లించారు. 22 రైళ్లు దాదాపు 8గంటల ఆలస్యంగా నడుస్తునన్నాయి. అటు ఢిల్లీ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు కూడా విపరీతంగా పడిపోయాయి. బుధవారం ఉదయం 7డిగ్రీల సెల్సిమస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతవరణ శాఖ అధికారులు తెలిపారు

## వనదేవతల దీవేనలతోనే సుభిక్ష తెలంగాణ



బయ్యారం, జనవరి 22:వన దేవతలైన సమ్మక్క-సారలమ్మ దీవేనలతోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలంతా సుభిక్షంగా ఉంటున్నారని గిరిజన,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత అన్నారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి సమ్మక్క-సారలమ్మ ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కట్టమ్మ తల్లి, శివుడు, వినాయక విగ్రహాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎంపీతోపాటు మహబూబాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఏటా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, వనదేవతల కరుణతో సీఎం కేసీఆర్ సుపరిపాలన సాగించాలని వేడుకున్నట్లు తెలిపారు.

## టింబర్ డిపోలో అగ్నిప్రమాదం

### 11మందికూలీల మృతి

మాస్కో,జనవరి22(ఆర్ఎన్ఎ): రష్యాలో సైబీరియా ప్రాంతంలోని టామ్స్‌కే పట్టణానికి మారుమూలన ఉన్న ఓ గ్రామంలోని టింబర్ డిపోలో జరిగిన అగ్నిప్రమాదంలో 11 మంది కూలీలు మృతిచెందారని అధికారులు తెలిపారు. మృతుల్లో 10 మందిని ఉజ్బెకిస్థాన్‌కు చెందిన వారిగా గుర్తించామని రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రిచులింస్కై సెటిల్‌మెంట్‌లోని ఓ ప్రైవేటు టింబర్ డిపోలో ఈ ప్రమాదం జరిగిందని, మంటలు చెలరేగి అక్కడే కలపతో నిర్మించిన ఇంట్లో ఉంటున్న కూలీలు మృతిచెందారని చెప్పారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టి.. కారకులైనవారిపై చర్యలు తీసుకుంటామని ప్రాంతీయ గవర్నర్ చెప్పారు. మధ్య ఆసియాకు చెందిన లక్షలమంది వలస కూలీలు రష్యాలో పనులు చేస్తూ జీవిస్తున్నారు.

## చరిత్రలో నేటినిజం



కం॥ మేలగు శివసేన కొరకు
చాలగు సేవల నొనర్చి సామ్నలోనన్
'బాలా సాహెబు'గ నిలచి
తేలగ చెలువొందు థాకరే సుదులంతున్!



(జనవరి 23 బాలాసాహెబ్ థాకరే జననం)

-రాధశ్రీ
సెల్: 9494481210

## ఫోన్‌కోసం తల్లి మందలింపు

## ఉరేసుకుని కూతురు ఆత్మహత్య

కోల్‌కతా,జనవరి22(ఆర్ఎన్ఎ): ఫోన్ పగలగొట్టినందుకు తల్లి తిట్టిందని ఓ కూతురు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోల్‌కతాలోని రిజెంట్ పార్క్ ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమ్మాయి తన తల్లితో కలిసి మార్కెట్ కు వెళ్లింది. మార్కెట్ నుంచి ఇంటికి వస్తున్నప్పుడు తల్లి ఫోన్‌ను ఆవె జారవిడిచింది.

ఫోన్ పగిలిపోవడంతో కూతురుని తల్లి తిట్టడమే కాకుండా ఫోన్ పై పెట్టిన శ్రద్ద చదువుపై పెట్టాలని చీవాట్లు పెట్టింది. అంతే కాకుండా ఇంటికి వచ్చిన తరువాత తండ్రితో తిట్టించింది. బెడ్‌రూమ్‌లోకి వెళ్లిన ఆ కూతురు గడియపెట్టుకొని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఎంతకు తలుపు తీయకపోవడంతో డోర్‌ను బద్దలుకొట్టిచూడగా కూతురు ఉరేసుకొని కనిపించింది.

వెంటనే ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె చనిపోయిందని వైద్యులు వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


|| ఆహ్వానం ||

కొండవీటి వేంకటకవి జయంతి సభ



25 జనవరి 2020, శనివారం సా॥ 5.00 గం॥లకు
వైన్ డీలర్స్ అసోసియేషన్ కళ్యాణ మండపం,
2/4 లైన్, అరండల్‌పేట, గుంటూరు

ఆహ్వానం : శ్రీ నూతలపాటి కాళిదాసు, జాషువా విజ్ఞాన కేంద్రం
కొండవీటి వేంకటకవి సాహిత్య పీఠ పరిచయం
: ప్రొ॥ కొండవీటి విజయలక్ష్మి
సభాధ్యక్షులు : శ్రీ కె.యస్.లక్ష్మణరావు, ఆం.ప్ర. శాసనమండలి సభ్యులు
ముఖ్య అతిథి : జస్టిస్ జాస్తి చలమేశ్వర్, సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి
శ్రీ మండలి బుద్ధప్రసాదు, ఆం.ప్ర.శాసనసభ మాజీ ఉపసభాపతి
కొండవీటి వేంకటకవి సాహిత్య పురస్కార ప్రదానం
గ్రహీత : డా॥ కత్తి పద్మారావు
ప్రముఖ హేతువాద రచయిత, ఆం.ప్ర.దళిత మహాసభ కార్యదర్శి
పుస్తకావిష్కరణ : "వేంకటకవీయం"
(కొండవీటి వేంకటకవి సాహిత్యం మీద విమర్శనా వ్యాసాలు)
శ్రీ రావెల సాంబశివరావు, హేతువాది, సాహితీవేత్త
ఉపన్యాసాలు : "ప్రజా రచయితల నేటి కర్తవ్యం"
ప్రొ॥ రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, సాహితీ విమర్శకులు
"హేతువాద భావోజ్జ్వల కవి కొండవీటి వేంకటకవి"
డా॥ కత్తి పద్మారావు
వందన సమర్పణ : ప్రొ॥ కొండవీటి చిన్నయసూరి

ఈ సభకు మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

కొండవీటి వేంకటకవి సాహిత్య పీఠం | జాషువా విజ్ఞాన కేంద్రం, గుంటూరు

ఎన్.కాళిదాసు - 9490099991, కొండవీటి రామరాజభూషణ్-7337242815







# బాల వికాసం





**నిజామాబాద్ జిల్లాలోని ఏర్గట్ల మండలంలో గల తడపాకల జడ్.పి.హెచ్.ఎస్. విద్యార్థులు రాసిన దాదాపు 150 కవితలతో "కవినాయక వినాయక" పుస్తకం త్వరలో ఆవిష్కరణ జరుగబోతోందని తెలుగు పండితులు దేశ్‌ముఖ్ ప్రవీణ్‌శర్మ తెలిపారు. ఈ పుస్తకంలోని కవితలు ఈ వారం నేటినిజం పాఠకుల కోసం..**

-సంపాదకులు

## కవిత తెలంగాణ

తెలంగాణ పలుకు
తీయని తెలుగు - అందరితో కలిసి
ఎందరితో పోరాడేది - మా తెలంగాణ ప్రజలు
కోటి రతనాల వీణ మా తెలంగాణ
ఎంతో మంది వీరులుగా
ఎంతో మంది ప్రేమానురాగాలుగా
తోడునీడగా ఉండేది మా తెలంగాణ ప్రజలు
తెలంగాణ అందరి అయినా
వాళ్లదే అనుకుని చూసేవాళ్లు
మా తెలంగాణ ప్రజలు - తెల్లగా లేకపోయినా
తెలుగోళ్లుగా జీవించేవాళ్లు
మా తెలంగాణ ప్రజలు - అందుకే అంటారు
మా తెలంగాణ కోటి రతనాల వీణ

-ఎం.గంగాదేవి,9 తరగతి

## నా దేశం భారతదేశం

నా దేశం భారతదేశం
నా ధేశం చాలా గొప్పదేశం
భారత దేశం అంటే గొప్పనైనదేశం
భారత దేశంలో ఎందరో వీరులు పుట్టారు
ఎందరో వీరులు మరణించారు
ఆ వీరులు భారతదేశం కోసం
ఎంతో పోరాడారు
భారతదేశం ఇప్పుడు ఒక
రంగంలో ఉంది అని అంటే దానికి
కారణం ఎవరో కాదు మన మంచి వీరులు
ఎందరో పుట్టిన ఈ భారతదేశం
చాలా ప్రధానమైన దేశం
దేశం అంటే మట్టి కాదోయ్
దేశం అంటే మనుషులోయ్
అని ఎందరో వీరులు మరనిస్తు చెప్తారు
ఓ బాల బాలిక లారా మీకు రేపటి
ఈ భారతదేశానికి మీరు ఒక మంచి
వీరులుగా కావాలని కోరుతూ మేము మరనిస్తున్నాము
మూడు రంగుల జెండా
అవి పచ్చ రంగు, తెలుపు రంగు, కాశాయము రంగు
ఇవి మూడు రంగులలో కూడిన ఈ మన జెండా
మనము పుట్టి పెరిగిన దేశం భారతదేశం
మా అమ్మ అంటే ప్రేమ
మా నాన్న అంటే ఆప్యాయత
కాని నాదేశం అంటే నా ఊపిరి

-జి.అనూష
9వ తరగతి

## నా భారతదేశం

నా దేశం ఒక వెలుతురులాంటిది నా దేశం
దేశం అంటే ప్రేమ కాదు
దేశం అంటే మట్టి కాదు
దేశం అంటే వెన్నెలలాంటి చల్లని దేశం
ఎందరో నాడయాడిన దేశం నా భారతదశం
భారత దేశం అంటే ఎంతో చక్కని
సంస్కృతి ఎన్నో సాంప్రదాయాలు
భారతదేశానికి ఎంత పేరు ఉందో
భారత జెండా అంటే విలువ ఉంది.
మతాలు తేడాలు లేకుండా
భందాలతో కలిసి ఉండేవారు భారతదేశం
చిరునవ్వుకు ఎంత పేరు ఉందో
భారతదేశం పుట్టిన
ఎన్నో నదులు ప్రవహించిన దేశం
ఎన్నో దేవతల గుడిలు నిలిచిన దేశం
భారత దేశం అంటే విలువ నేర్పిన దేశం
కలిసి మెలిసి ఉండే దేశం
కష్టాలను ప్రేమలను పంచుకునే దేశం
భారతదేశం మాట ఒక కత్తి లాంటిది
భారతదేశం చూపు ఒక అగ్ని వెలుతురులాంటిది
భారతియుడి ప్రేమ ఒక వెన్నలాంటిది
అందు కోసమే దేశం ఒక
ప్రేమను, అనుభందాలను పంచుకునే దేశం
దేశన్ని కాపాడేదే సైనికుడు
అందరు ఉన్న ధైర్యంతో నిద్రపోయే దేశ ప్రజలు
దేశం అంటే మనము కాదు
దేశం అంటే ఒక మనుషులు లాగ భ్రతకడం

-యల్.లక్ష్మణ్, 10వ తరగతి

## పుణ్య దేశం

నా దేశం భారతదేశం,
నేను పుట్టిన దేశం
నేను పెరిగిన దేశం
ఎందరో మహానుభావులు పుట్టిన దేశం
నా భారతదేశం
నా దేశం భారతదేశం
ఎందరో మహానుభావులు మన దేశం కోసం
బ్రతికి చచ్చుకుంటూ,
దేశం అంటే మట్టికాదోయ్
దేశం అంటే మనుషులోయ్
అని చెప్పిన వీరులకి నా వందనం
నా భారతదేశంలో ఎన్ని మతాలు, కులలు ఉన్న,
అందరం ఒకటే అనే భావనతో ఉంటూ,
ఎందరో మహానుభావుల మరణం,
మన కన్నులతో చూస్తున్న జననం
మన దేశ జెండా,
త్రిమింగళ జెండా,
మూడ రంగలతో ముచ్చటగా,
ఉన్న దేశం మూడు రంగులు కలిస్తేనే,
నా దేశం జెండా,
అమ్మ అంటే ఆప్యాయత,
నాన్న అంటే గౌరవం,
కాని దేశం అంటే ప్రాణం.

-ఎల్.కీర్తన
9వ తరగతి

## సుందర దేశం

పుణ్యభూమి నా దేశం
ధన్య ధరణి నా దేశం
ఎందరో పోరాడిన దేశం
ఎదురులేని నా దేశం
సుందరమైన దేశం
శోధించి సాధించే దేశం
ఎందరో దండయాత్రకు వచ్చిన
ముందుకు సాగిన దేశం
సత్యగుణం నా దేశం
కల్మశం లేనటువంటి దేశం
మూడు రంగుల ముచ్చటైన దేశం
బ్రిటీష్ వాళ్ళన గడలెత్తించిన దేశం
కోకిలలా గీతాలు
నెమలిలా నాట్యాలు చేసే దేశం
మహానుబావులు పుట్టిన దేశం
ముష్కరులను గుబులు పుట్టించిన దేశం
ఎన్నో ఘనకార్యాలు చేపట్టిన దేశం
మంచి పట్టున్న దేశం
త్యాగశీలి నా దేశం
అన్నిట్లో ముందుండే దేశం
అందుకే నా దేశం భారత దేశం

-డి.అభిలాష్
9వ తరగతి

## వీర దేశం

ఎందరో వీరులను కన్నది ఆ దేశం,
ఆ దేశాన్ని కూల్చడానికి వచ్చింది బ్రిటిష్ సైన్యం,
ఆ దేశ శత్రుత్వానికి హడలెత్తింది బ్రిటిష్ సైన్యం,
ఆ దేశాన్ని బ్రిటిష్ వారు ఎంత ఎదిరించి చంపిన,
పడిపడిలేచే కెరటంలా ఎగిసిపడింది ఆ దేశం,
ఆ దేశమే మా భారతదేశం.
సంస్కృతి సంప్రదాయలకు నిలయం,
ఎందరో మతాలు, ఎందరో జాతుల సమ్మేళనం.
సంబంధాల, అనుభందాలతో పిలవడం,
అతిథులను మర్యాదగా గౌరవించడం,
మా దేశానికి సంస్కారం.
ఎందరో వివిధ మనుషులు,
మా భారతదేశ చెట్టుకి ఆకులు,
పులి గంభీరం, నెమలి సుందర నాట్యం,
కమలం పువ్వు సౌందర్యం,
ఇవే మా దేశానికి అలంకారం.
ఎంతో చరిత్ర గలిగిన నాదేశం
అన్ని దేశాలకన్న ఆణిముత్యం.
ఎన్ని రక్తనరాలు ఈ నేలపై పారిన
నా దేశ మట్టి గొప్పతనం వివరించలేనిది.
దేశమనేది పుస్తకంలో, గోడలమీదో,
లేక పోస్టర్‌ల మీదో కాదు
దేశమనేది మన శరీరమంతా పాకి ఉండాలి.

-సయ్యద్ సలీమ్,
10వ తరగతి.

## పోరాట దేశం

నా దేశం భారతదేశం
గొప్పనైన దేశం
ఎంతో మంది వీరులు జన్మించిన దేశం
నా దేశం నిజాంరాజుల కింద కట్టు బానిసగా
బతికిన దేశం
నా దేశానికి నిజాంరాజులు స్వేచ్ఛత లేక బతికిన
బతుకులు మావి.
వీరుల సాహసంతో స్వాతంత్ర్యాన్ని పొంది
కొత్త జీవితాన్ని మొదలు పెట్టిన దేశం
స్వాతంత్ర్యాన్ని పొంది
స్వేచ్ఛగా బతికిన బతుకులు మావి
నిజాం రాజులను వ్యతిరేకించి నిజాం రాజుల
మాటలు బుజు పట్టినవి అని సంబుర పడిన దేశం
నా దేశం మూడు రంగులతో మూరిసిపోయిన దేశం
అనుబంధాలతో ప్రేమతో
అప్యాయతతో ముద్రపడిన దేశం
మా దేశం కోసం ఎందరో అమరులు మరనిస్తు
ఎందరో పుణ్యత్ములకు జననంను ఇచ్చింది
దేశం అంటే మట్టి కాదు
దేశం అంటే మనుషులు
పోరాటాల దేశం మా దేశం
మా దేశం అందాల ప్రదేశం.

-యం. పౌనిక
10వ తరగతి

## నాదేశం భారతదేశం

నా దేశం భారత దేశం
నా దేశ జెండాలో ఉంది అశోక చిహ్నం
మూడు రంగులు కలిసి
ముచ్చటగా ఉంది నాదేశం
అందుకే నాదేశం ఉంటుంది సస్యశ్యామలం
హిందు, ముస్లిం, క్రిష్టియన్
మన జెండాలో ఉన్న
మూడు రంగులు అదే అర్థం
నా దేశం
కవులు పుట్టిన సీమగడ్డ
సైనికులు మరణించిన వీర గడ్డ
అబ్దుల్ కలాం జన్మించిన దేశం
సుభాష్‌చంద్రబోస్‌కు
ఆవేశం అందించిన నా దేశం
నా దేశంలో కులాలు మాతాలు లేవు
అనుబందాలు, మమకాలు నేడ
నా దేశం కోసం సైనికులు ఉంటారు రక్షణ
వారు ఉండాలి ఎప్పుడు సురక్షణ
నా దేశంలో ఉంది, రామాయణం, మహాభారతం
అవి ఈ దేశానికి గోప్ప గగనం
నా దేశంలో అందరాని ఎత్తులో ఉన్నాయి
హిమాలయాలు
అవి నా దేశానికి రక్షణలు
అందుకే నా దేశం ఒంటరి కాదు.
అవన్ని కలిసి ఏర్పడింది నాదేశం
అదే భారతదేశం శశ్యసమలం.

-ఎస్‌కే. సమీన
10వ తరగతి

## ఆచార్య దేవోభవ:

అవును నిజమే...
గురువు చాల గొప్పవాడు
మనకు చదువును బోధించేవాడు
మాతృదేవోభవా...
పితృదేవోభవా... ఆచార్యదేవోభవా...
మనకు అమ్మ, నాన్న, తర్వాత
మనకు ఒక గురువు అనేవాడు ఉన్నాడు
గురువు మనకి జీవితాన్ని ఇచ్చేవాడు
నిరంతరం కష్టపడే
గురువే మనకు ఒక ఆయుధం
మనకు రాయడానికి చేతిలో కలం ఎలాంటితో
చదువుని భోదించే గురువు కూడా అలాగే...
నిరంతరం మనకు
చదువును భోదిస్తూనే ఉంటాడు
అతనే ఒక గొప్ప గురువు

-యం.పౌనిక
10 తరగతి

## గురువు

మనకు విద్యను భోదించుతారు
మనలోని అజ్ఞానాన్ని తొలగించుతారు
మనలో జ్ఞాన జోతిని వెలిగించుతారు
మనతో పదాలను పలికించుతారు
మనల్ని ఉన్నత స్థాయిలో నిలబెడతారు
మనల్ని విద్యకు అర్హులు చేస్తారు
మనకు చదువుతో పాటు సంస్కృతిని నేర్పిస్తారు
మన జీవితానికి ఒక బాట చూపిస్తారు.
మనకు ఆటపాటలు అందిస్తారు
మనకోసం నిరంతరం విద్యార్థియై పఠనం చేస్తారు
మనకు మంచి బుద్ధులు నేర్పిస్తారు
వారి కన్న మనం
పైస్థాయిలో ఉండాలని కోరుకుంటారు
వారే మన గౌరవనీయులైన ఉపాధ్యాయులు

-సీహెచ్. శ్రావణ్
10వ తరగతి

## ఉత్తమ గురువు

అజ్ఞానం అనే చీకటిని తొలగించి
విజ్ఞానం అనే జ్యోతిని వెలిగించే వాడే గురువు
చదువు అనే పదాన్ని నేర్పి
సంస్కారం అనే దీప్తిని రాగించే వాడు గురువు
నా కంటు ఒక హోదాను ఇచ్చి
నన్ను మంచి స్థాయిలో
చూడాలను కునే వాడు గురువు
మనకు చక్కని పాఠాలను నేర్పి
ఒక మంచి స్నేహితుడిగా ఉండి
మనల్ని ముందుకు నడిపించేవాడు గురువు
ఒక గొప్ప స్థాయిలోకి తీసుకొని
వచ్చేవారే మన ఉత్తమ గురువులు
ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచి
ఎందరికో జ్ఞానాన్ని నేర్పిన గురువు
ఎంతో గొప్పవారు
అందుకే మనం అందరం గురువులను గౌరవిద్దాం

-ఎల్.రజిత, 10వ తరగతి

## గురువు

అజ్ఞానం అనే చీకటిని తొలగించి
విజ్ఞానం అనే వెలుగును వెదజల్లి
మంచి జీవితాన్ని చూపెడతాడు గురువు
గురువు మార్గదర్శి వంచి వాడు
మంచి మాటలు చెప్పేవాడు
విద్యనే నేర్పడం కాకుండా వినయాన్ని నేర్పేవాడు
జీవిత సత్యాలను తెలిపేవాడు
వారికన్నా ఎత్తు మనం ఉండాలని కోరేవాడు గురువు
పోలానికి ఎరువు వంటివాడు
విద్యార్థికి విద్యనిచ్చే తరువు వంటి వాడు
ఎవ్వరికి ఎన్నడు రానియ్యడు కరువు మన గురువు
విద్యార్థి గాలిపటం అయితే గురువు దారం అవుతాడు
ఆయువు కోసం వాయువు అవుతాడు
చీకటిలో వెలుగు అయితాడు
ఆందోళనలో ఆధారమై ఆదుకుంటాడు
చివరికి విద్యార్థిలో విద్యఅనే వెలుగు నింపి
ఎవ్వరికి అందని ఎత్తులో ఉంచేవాడు గురువు
క్రమశిక్షణ నేర్పుతూ
భావి పౌరులుగా తీర్చి దిద్దుతూ
తల్లిలా లాలిస్తూ, తండ్రిలా రక్షిస్తూ
స్నేహితుడిలా దైర్యాన్నిస్తూ, బంధువులా ప్రోత్సహిస్తూ
చివరికి చింతలేని జీవితాన్ని ఇచ్చేవాడు గురువు
గురువుల గూర్చి ఏమని చెప్పను
అసలు వారి గూర్చి ఎంత చెప్పిన తక్కువే
ఇలాంటి గురువులందరికి నా వందనాలు!

-ఎండీ. సమ్రీన్
10వ తరగతి

## గురుబ్రహ్మ

అజ్ఞానం నుంచి తొలగించేది గురువు
ఆ గురువునే మనం మరిస్తే మనకు కరువు
చీకటి జీవితానికి వేలుగును నింపేది గురువు
సమస్త విశ్వాన్ని నడిపేది గురువు
ఓర్పు, సహనంతో పాఠాలు భోధించి
మనల్ని ఉన్నత స్థితికి చేర్చేది గురువు
మనకు నైతిక విలువలు నేర్పి
క్రమశిక్షణను అలవరిచి - ధర్మ బుద్ధిని జూపి
విజ్ఞానం అనే బాటలో నడిపి
ఎల్లప్పుడు తోడునీడగా ఉండేది గురువు
మన విజయానికి మూల కారణం గురువు
చెట్టుకు కాయలు కాయడానికి
నీరు, సూర్యరశ్మి ఎంత అవసరమో
మనకు కూడా మనం ప్రయోజకులం కావడానికి
గురువు అంతే అవసరం -
గురువు వల్లనే ఎదిగాం
కాని, ఆ గురువునే మరచిపోతున్నాం
గురువువల్లనే కదా!
డాక్టర్‌లు, ఇంజనీర్లు తయారవుతున్నారు
నా శిష్యుడు నాకన్నా మంచి స్థాయిలో ఉండాలని
కోరుకునేది ఒక గురువు
సూర్యదీపం లాంటి గురువులు
మంచి దారిని చూపే పుస్తకాలు
ఇవే మా భవిష్యత్తుకు ఆదర్శాలు
మనం గొప్పవారైతే ఆనందపడేది గురువు
మరి ఇలాంటి గురువుని మరవకురా
భావిభారత పౌరుడా..

-ఈ.సౌమ్య
10 తరగతి

## గురువే దైవం

గురువే మనకు మంచి ఆయుధం
గురువే మనకు మంచి భవిష్యత్తు
అజ్ఞానం అనే మాటను తొలగించి
విజ్ఞాన వంతున్ని చేసేవాడు గురువు
గురువు లేని విద్య గుడ్డి విద్య
గురువే లేకుంటే విద్యార్థిలేడు
చదువు అనే మూడు అక్షరాలను నేర్పి
గురువు అనే మూడు మాటలను నేర్పేవాడు
ఓ మంచి ఉత్తమ గురువు
చదువును చెప్పి, మనం పైస్థాయిలో ఎదగాలని
కోరుకునే వాడే మంచి గురువు

-యన్. అక్షిత్
10వ తరగతి

## గురువు ఒక దైవం

గురువు ఒక దైవం -
గురువు ఒక జ్ఞానం
మనకు చదువు చెబుతూ -
మంచి బాటలో నడిపిస్తూ
మనల్ని అందనంత స్థాయిలో నిలబెడతాడు
మనలోని జ్ఞాపకాలను -
మన గురువు నిలబెడతాడు
మనకు వచ్చిన సందేహాలను
గురువు తీరుస్తాడు
మనకు చదువు కరువులేకుండా
ఎంతఅంటే అంత చెబుతాడు
మనకు చదువు బరువు కాకుండా
మనం బాగా చదివేటట్లు చూస్తాడు
మనకు గురువు ఉంటే
మనం అవుతాం విజ్ఞాన వంతులాం.

-డి. స్నేహ
10వ తరగతి

## గురువు దేవుడు

గురువు ఉంటేనే చదవు ఉంటుంది
దేవుడు అందరికి వరం ఇస్తాడు
కాని గురువు అందరికి భవిష్యత్తులో
మంచి జీవితాన్ని ఇస్తాడు
దేవుడు తనపై తానే నమ్మకంగా ఉంటాడు
కానీ గురువు అందరి మనసులో గుర్తుండి పోతాడు.
మన గుమ్మంలో గుమ్మడికాయ
ఎంత ముద్దుగా ఉంటుందో
గురువు మాట అంత ముద్దుగా ఉంటుంది
దేవుడిని అందరూ పూజిస్తారు
గురువుని అందరూ ఆరాధిస్తారు.
దేవుడు అందరికి ఎంత ముఖ్యమో
గురువు కూడా అంతే ముఖ్యం
అందుకే దేవుడిని గురువుని
అందరూ సమానంగా చూడాలి

-డి.క్రిష్ణవేణి,
8 తరగతి

## అబ్దుల్ కలామ్

పేదరికంలో పుట్టి, గురువుల ఆశీస్సులతో
ఉన్నత విద్య నేర్చుకొని, ఒక గొప్ప శాస్త్రవేత్తగా
మన దేశ రాష్ట్రపతిగా,
మన దేశానికి మంచి సేవలను అందిస్తు
గొప్పగా జీవించావు
నువ్వు ఈ దేశానికి రాష్ట్రపతిగా ఉండి
మంచి దారిలో నడిపించావు
నీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేము,
నీకు ఎల్లవేళల జోహార్లు
నీ జననం సాధారణం కావచ్చు కానీ,
నీ జీవితం ఒక చరిత్రను సృష్టించింది
అందరికి మంచి విద్యను బోధిస్తు
అందరిని ప్రేమగా చూసుకున్నావు
నిన్ను ఎప్పటికీ మరువలేము
దేశఖ్యాతిని పెంచిన నీకు జోహార్లు

-డి.అనూష, 9 తరగతి

## ఉత్తమ గురువు

అజ్ఞానంగా ఉన్న మాకు
జ్ఞానాన్ని నింపాడు గురువు
ప్రక్రియలు, చర్యలు తెలియని మాకు
అవి తెలియాలని
భౌతికశాస్త్రం బోధించాడు గురువు
గాలి గమ్యం లేకుండా ఉన్న మాకు
గణిత శాస్త్రం చెప్పి
సూర్యచంద్రుల గ్రహగతుల గూర్తి సాంఘీక శాస్త్రన్ని
బోధించాడు గురువు
కొత్త భాషను నేర్పించి, భాష ఏదైనా,
కులమేదైన, మతమేదైనా
మనుషులు అంతా ఒకటేనని అనే భావనను నేర్పి
మత సార్వబౌమ్యాన్ని గూర్చి
మాకు చాటిచెప్పారు.జీవులకు జీవం పోయాలని
ఎన్నో ఎన్నో మాటలు తెలియాలని
జీవశాస్త్రం చెప్పాడు గురువు
అమ్మ, నాన్న మనల్ని కన్నా
వాళ్ల తరువాత గురువే మిన్న

-డి.రవీన
10 తరగతి



## బతుకమ్మ

ఆడబిడ్డల ఆత్మగౌరవ ప్రదీపిక
తెలంగాణ సంస్కృతి,
సంప్రదాయాల కలయిక
ఆశ్వయుజ మాసంలో
ప్రకృతి పరవశిస్తు వచ్చింది
ప్రకృతి స్వరూపిణి
మా బతుకునిచ్చే బతుకమ్మ
సకల ప్రాణులకు జీవశక్తిని అందజేసే
ప్రకృతి, ఆకృతి మా బతుకమ్మ
రంగురంగుల
పుష్ప సౌందర్యాల హంగులతో
సింగారించుకొని బంగారు కల్పవల్లి
తంగేడు తునికిసలతో,
గునుగుపూవు హొయలతో,
త్రికోణాకారంలో నిల్చింది.
ఆడపడుచుల ఆనందం
అలుగులు పారింది
చప్పట్ల చైతన్యంతో
సత్తిపిండి పకినాలతో
ముంగిట్లోకి వచ్చింది బతుకమ్మ
9 రోజుల బతుకమ్మ
అందరిని చల్లగా చూడవమ్మ
చెరువులోకి చేరిపోవమ్మ
మళ్లచ్చే ఏడాదికి,
ప్రకృతికి స్వాగతం పలుకుతూ
రావమ్మా!!

-ఈ. సౌమ్య
10 పదో తరగతి

## బంగారు బతుకమ్మ

బతుకునిచ్చే తల్లి బతుకమ్మ తల్లి
బాధలన్ని తీర్చే బతుకమ్మ తల్లి
ఆడపడుచులందరూ ఆడే దుర్గమ్మ
అందరి మంచిని కోరేదానివమ్మ
ఆడవాళ్ల సంతోషాన్ని తీర్చేదానివమ్మ
తంగేడు పూలతో నిన్ను పేర్చురమ్మ
పట్టువస్త్రాలను మేము ధరించేదమమ్మ
ఏడాదికి ఒక సారి వచ్చేదానివమ్మ
బతుకునిచ్చేదవమ్మ మా తల్లి బతుకమ్మ
రకరకాల పూలతో నిన్ను కొలిచెదరమ్మ
సత్తిపిండి, సకినాలతో మేము సంతోషంగా గడిపెదమమ్మ
తంగేడు పూలతో నిన్ను కొలిచెదమమ్మ
ఆడపడుచులందరిని సంతోషంగా ఉంచవమ్మ
బతుకమ్మ బతుకమ్మ అంటూ పాటలను పాడెదరమ్మ
మా బతుకుల్ని రంగురంగుల్ల విరిసేలా ఉంచవమ్మ
తొమ్మిది రకాల పూలతో నిన్ను కొలిచెదమమ్మ
తొమ్మిది జన్మల పాటు చల్లగా ఉంచమ్మ
ఆడపిల్లలందరూ సాంప్రదాయాలతో నిన్ను కొలిచెదరమ్మ
వాల్లందరిని నీవు పసుపు కుంకాలతో చల్లగా ఉంచమ్మ
ఆడకట్టులంతా తిరిగి పువ్వులను సేకరించెదరమ్మ
గునుగుపూలతో నిన్ను గుంపుగా పేర్చెదరమ్మ
గౌరమ్మ, గంగమ్మ అంటూ నిన్ను కొలిచెదరమ్మ
అందుకే మా బతుకులకు మార్గ రూపం నీవమ్మ
చల్లగా ఉండమ్మా మమ్మల్ని చక్కగా ఉంచమ్మ,

-యల్.రజిత
పదో తరగతి

నేటినిజం
# సాహితీ కెరటాలు
E-mail : netinijam93@gmail.com website: www.netinijam.com
గురువారం 23-1-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 హైదరాబాద్ 3

## నమ్మలేని నిజాలు

అజ్ఞాన దారి
చదువుల కోవెల
తెగిన తీగ

అడవి గోస
మండించకు మండకు
ప్రాణం తీపి

పేను పెత్తనం
నాటే విష విత్తనం
బొచ్చు ఊడును

తల్లుల దుఃఖం
శిశు మరణాలు
పట్టని గోడు

వాడి వాదన
అంతులేని వేదన
చింతల చితి



– రేడియమ్
9291527757

## శ్రీనిజాలు

మట్టిలో పుట్టి పెరిగిన
చెట్టంటే కాయటమే!
గుణాత్మకంగా ఎదిగిన
కలమంటేరాయటమే!

పారు నీరు ఆపేస్తే
నదులన్ని అలలెత్తుతాయ్!
రాతలకు తాళమేస్తే
అక్షరాల్ తలలెత్తుతాయ్!



– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

# వెండితెరపై నవ్వుల సృష్టికర్త



వినాయక చవితిరోజు పుట్టిన ఆ విఘ్నేశ్వరుడు తెరపై నవ్వుల పువ్వులు పూయించారు. సినిమా థియేటర్లలో లాఫింగ్ గ్యాసు సృష్టికర్తగా నిలిచారు. పాఠకులకు చక్కని హాస్య రసగుళికలందించారు. 'ఆది విష్ణు' అనే కలం పేరుతో ఆబాలగోపాలాన్ని అలరించిన ఆయన రోడ్డు రవాణా సంస్థ నడిపించే ఒక ప్రత్యేక తరహా బస్సులకు విష్ణు వాహనం గరుడుడి పేరును సూచించారు. ఇంటిపేరును కలంపేరుగా మార్చుకున్న ఆదివిష్ణు విఘ్నేశ్వరరావు నాటక రచయితగా, నవలా రచయితగా, కథారచయితగా, సంభాషణల రచయితగా చక్కటి హాస్యానికి మారుపేరుగా నిలిచారు.

మచిలీపట్నంలో లక్ష్మీనరసమ్మ, నాగయ్య దంపతులకు 1940 సెప్టెంబరు ఐదో తేదీన జన్మించారు ఆదివిష్ణు. ఆ రోజు వినాయక చవితి పండుగ కావడం వల్ల ఆయనకు విఘ్నేశ్వర రావుగా నామకరణం చేశారు తల్లిదండ్రులు. పాఠశాల స్థాయిలోనే చిట్టిపొట్టి కథలతో కథారంగ ప్రవేశం చేశారు ఆదివిష్ణు. మచిలీపట్నంలోని హిందూ కళాశాలలో కామర్స్‌లో డిగ్రీ చేశారు. నాటి ప్రముఖ కథారచయిత సింగరాజు రామచంద్రమూర్తి ప్రోత్సాహంతో విద్యాభ్యాస దశలోనే కథలను విరివిగా రాశారు. నవలా రచయితగానూ పేరు పొందారు. 1959 నాటికే – ఇరవై ఏళ్లు నిండకముందే– తన రచనలతో మంచి పేరు సంపాదించారు.

చిన్న వయసులోనే ఆదివిష్ణు రాసిన 'మనిషి–మిథ్య' నవల ఒక పత్రిక నిర్వహించిన నవలల పోటీల్లో మొదటి బహుమతి పొందింది. ఆ తర్వాత ఆయన రాసిన 'తొలి మజిలీ' నవల కూడా పాఠకుల ప్రశంసలందుకుంది. ఆ నవలను 1962 జూన్ నెలలో 'భారతి' సాహిత్య పత్రిక ప్రచురించింది. తాత్త్వికత అంశంగా ఆయన రాసిన 'ఎందుకు' నవల కూడా ప్రజాదరణ పొందింది. కొత్త టెక్నిక్ తో రాసిన 'సగటు మనిషి'ని పాఠకులు ఆదరించారు. మధ్యతరగతి ప్రజల చిరు సంతోషాలను, సగటు మనిషి ఎదుర్కొనే బాధలను ఈ నవలలో చిత్రించారు. కథానాయకుడు మనసులో అనుకునే మాటలను బ్రాకెట్‌లో పేర్కొనడం ఈ నవలలో కనబడుతుంది. 'స్నేహం', 'తొలి మజిలీ', 'సత్యం గారిల్లు', 'శివతాండవం', 'నీలాంటి ఒకరు', 'మా నాన్న ప్రేమకథ', 'ప్రాప్తం', 'అంతేరా… బామ్మర్దీ' అనే పేర్లతో మరికొన్ని నవలలను కూడా ఆయన రచించారు.

ఆదివిష్ణు రాసిన కథానికలు పలు ప్రముఖ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. 'కలెక్టరూ క్షమించు' అనే ఆదివిష్ణు కథాసంపుటిలోని టైటిల్ కథ 'కలెక్టరూ క్షమించు' విమర్శకుల ప్రశంసలందుకుంది. చదువుకునే రోజుల్లో ప్రతిభావంతుడైన ఒక విద్యార్థిని 'కలెక్టరు' అనే పేరు పెట్టి స్నేహితులు ఎగతాళి చేస్తారు. వారి పరిహాసాల వల్ల చదువును మధ్యలోనే ఆపేస్తాడు ఆ ప్రతిభావంతుడు. కొన్నేళ్ల తర్వాత అతడిని కలుసుకున్న స్నేహితులు తాము చేసిన పనికి పశ్చాత్తాపపడతారు. అతడి భవిష్యత్తు తమ వల్లే పాడైపోయిందని పేర్కొంటారు. కానీ తాను ఆ జీవితంలోనూ ఆనందంగా ఉన్నానంటాడు అతడు. 'ఉద్యోగం', 'కథలు పది', 'నీలాంటి ఒకరు', 'సరిగమలు', 'ఆదివిష్ణు కథానికలు' అనే మరికొన్ని కథాసంపుటాలను కూడా ఆదివిష్ణు వెలువరించారు. ఆయన రాసిన 'శ్రేయోభిలాషులు', 'శ్రీమతి రాధమ్మ', 'బ్రతకనివ్వండి' మొదలైన కథలు పాఠకుల మదిని దోచుకున్నాయి.

కేవలం రచనలతో ఆయనలోని సృజనాత్మక జీవి సంతృప్తి చెందలేదు. అందుకే కళాశాల విద్యార్థిగా ఉన్నప్పటి నుండే నాటకాల్లో నటించారు. కాలేజీ దశలో 'అనంతం' అనే నాటకంలో నటనకు ఉత్తమ నటుడిగా బహుమతి కూడా స్వీకరించారు.

ప్రముఖ నటుడు కె.వెంకటేశ్వర రావు ప్రోత్సాహంతో 'అరకురాణి' అనే నాటకాన్ని రాశారు ఆదివిష్ణు. కానీ ఆ నాటకం పెద్దగా విజయవంతం కాలేదు. ఆ తర్వాత ఆయన రాసిన 'మంచు తెర' అనే నాటకం ప్రజాదరణ పొందింది. విషాదం, హాస్యం మిళితమైన నాటకంగా 'మంచు తెర' గుర్తింపు పొందింది. 'నథింగ్ బట్ ట్రూత్' అనే నాటికలో మనిషి నిజమైన స్వభావాన్ని బహిర్గతపరిచే యంత్ర విశేషాలను పేర్కొన్నారు. 'రాతి మనిషి', 'ఇది ఆత్మహత్య', 'బొమ్మా – బొరుసు', 'సిద్ధార్థ', 'మిస్టర్ మేజర్', 'వంద నోటు', 'అతిథి దేవుళ్లస్తున్నారు', 'వాళ్లిద్దరితో వీళు ముగ్గురు', 'పండగొచ్చింది', 'వాంటెడ్ ఫాదర్', 'చూడు చూడు నీడలు', 'ఎంతెంత దూరం', 'చౌక భర్త', 'మీ ఇంట్లో పులి ఉందా?', 'ఇది భ్రమేషియా!', 'మార్నింగ్ షో…', 'అందమే ఆనందం!' మొదలైన నాటకాలు, నాటికలు కూడా ఆదివిష్ణు కలం నుండి వెలువడ్డాయి.

ఒక ప్రముఖ పచ్చళ్ల తయారీ సంస్థ కోసం ఆయన రేడియో నాటికలు రాశారు. ఆ నాటికలు ఆదివిష్ణు ప్రయోగ చాతుర్యానికి ఉదాహరణలుగా నిలుస్తాయి. నిజజీవిత సంఘటనలను ఆధారంగా చేసుకొని, 'సరిగమలు' పేరుతో హాస్యవ్యాసావళిని ఆయన అందించారు. ఒక ప్రముఖ తెలుగు దినపత్రికలో వెయ్యికి పైగా హాస్యవ్యాసాలను రాసి, పాఠకులను నవ్వుల నావలో పయనింపజేశారు.

'కన్నె వయసు' అనే చలనచిత్రంతో సినీరంగ ప్రవేశం చేసిన ఆదివిష్ణు దాదాపు 40 చలనచిత్రాలకు కథలు, సంభాషణలు రాశారు. 'సత్యం గారిల్లు' అనే ఆదివిష్ణు నవల 'అహ నా పెళ్లంట' చిత్రంగా మంచిపేరు తెచ్చింది. 'జయమ్ము నిశ్చయమ్మురా', 'ప్రేమా జిందాబాద్' మొదలైన మరికొన్ని చిత్రాలకు ఆయన కథలందించారు. 'సుందరి సుబ్బారావు' చిత్రానికి స్క్రీన్‌ప్లే, సంభాషణలు రచించారు. 'బాల మిత్రుల కథ', 'ఇదా లోకం', 'కన్నె వయసు', 'నిజ రూపాలు' సినిమాలకు సంభాషణలు రాశారు. 'చూపులు కలిసిన శుభవేళ', 'హై హై నాయకా' మొదలైన చిత్రాలు ఆదివిష్ణు పేరును హాస్యప్రియులైన తెలుగు ప్రేక్షకులకు మరింత సన్నిహితం చేశాయి.

ఆదివిష్ణు అంటే ప్రముఖ దర్శకుడు జంధ్యాలకు ఉన్న ప్రత్యేక అభిమానం పలు హాస్య చిత్రాలకు ఆదివిష్ణు పనిచేసేలా చేసింది. జంధ్యాల అన్నా ఆదివిష్ణుకు అంతే అభిమానం. ఈ ఇరువురూ తొలిసారి విజయవాడలో ఒక బుక్‌షాప్‌లో కలిసేనాటికి జంధ్యాల కాలేజీ విద్యార్థి. ఆదివిష్ణు రచనలంటే తనకు చాలా ఇష్టమంటూ ఆయనను కౌగిలించుకున్న జంధ్యాల అనంతర కాలంలో దర్శకుడిగా సుప్రసిద్ధుడయినా ఆ స్నేహ హస్తం వీడలేదు. 'హై హై నాయకా' సినిమా టైటిల్స్‌లో ఆదివిష్ణు పేరు వచ్చే సమయంలో నేపథ్యంలో 'గురువంటే గుండ్రాయి కాదు' అనే పాట వినిపిస్తుంది. జంధ్యాల ఉద్దేశపూర్వకంగా అలా వచ్చేటట్టు రూపొందించారని ఒక పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆదివిష్ణు చెప్పారు. ఆదివిష్ణును జంధ్యాల గురువుగా భావించేవారనేందుకు ఇది ఒక సూచిక. వెండితెర వేల్పులుగా ప్రజల నీరాజనాలందుకున్న పలువురు ప్రముఖ హాస్య నటులు ఆదివిష్ణు ద్వారానే జంధ్యాలకు, సినిమాలోకానికి పరిచయం కావడం విశేషం.

ఆదివిష్ణు అనేక బహుమతులు, అవార్డులు, సన్మానాలు పొందారు. 1984లో ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయితగా 'సుందరి సుబ్బారావు' సినిమాకు నంది పురస్కారం స్వీకరించారు. అనేక కథలు, నవలలకు పలు బహుమతులను అందుకున్నారు.

హాస్యరసాన్ని మనసుకు హాయి గొలిపేలా అందజేయడం ఆదివిష్ణు రచనల్లో కనబడుతుంది. ప్రత్యేకమైన రచనాశైలితో పాఠకులను, ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. చిన్న వాక్యాలతో సూటిగా చెప్పగలగడం, గిలిగింతలు పెట్టించడం ఆయన ప్రత్యేకత.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో అకౌంటెంట్‌గా ఉద్యోగజీవితం ప్రారంభించిన ఆదివిష్ణు అంచెలంచెలుగా ఎదిగారు. ఆ సంస్థలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా 1998లో ఉద్యోగ విరమణ చేశారు. ఆర్టీసీ కార్పొరేట్ ఇమేజి పొందేందుకు ఆదివిష్ణు అవిశ్రాంతంగా కృషి చేశారని ఆయన అనంతరం ఆ బాధ్యతలు నిర్వర్తించిన మోహనమూర్తి ఈ వ్యాసకర్తతో చెప్పారు. ఆర్టీసీ ప్రవేశపెట్టిన గరుడ బస్సులకు ఆ పేరు పెట్టింది ఆదివిష్ణు కావడం విశేషం. ఆ సంస్థ పత్రిక 'ప్రస్థానం'కు ముఖ్య సంపాదకుడిగా ఆదివిష్ణు వ్యవహరించారు. సంస్థ ఉద్యోగుల్లో నిజాయితీని పెంపొందించేందుకు ఆ పత్రికను వేదికగా ఉపయోగించారు. నిజాయితీ పరులైన ఉద్యోగులపై ప్రత్యేక కథనాలను ప్రచురించారు. ఉద్యోగుల పిల్లలు విద్యారంగంలో ప్రతిభ కనబరిస్తే వారిని ప్రోత్సహించేందుకు ఆ అంశాలను కూడా పత్రికలో చేర్చేవారు. అనేక రకాలుగా ఆ పత్రిక ప్రత్యేకత నిలుపుకునేందుకు ముఖ్య సంపాదకుడిగా ఆదివిష్ణు కృషికి గుర్తింపుగా 'ప్రస్థానం' పత్రికకు పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా సంస్థ ఉత్తమ హౌజ్ జర్నల్‌గా పురస్కారాన్ని అందజేసింది. ఆర్టీసీ సాంస్కృతిక బృందంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. ఆర్టీసీలో ఉద్యోగవిరమణ అనంతరం ఒక సుప్రసిద్ధ చలనచిత్ర నిర్మాణ సంస్థలో రెండేళ్లపాటు పనిచేశారు.

పిసినారి లక్ష్మీపతులను, అరగుండు గోవిందులను వెండితెరపైకి ప్రవేశపెట్టి ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వింపజేసిన హాస్యరస సృష్టికర్త ఆదివిష్ణు తనను ఎంతగానో అభిమానించిన జంధ్యాల దగ్గరికి జనవరి ఆరో తేదీన వెళ్ళిపోయారు. ఆయన నిష్క్రమణం తెలుగు తెరకు, తెలుగు సాహిత్యానికి తీరని లోటు.



– డాక్టర్ రాయారావు
సూర్యప్రకాశ్ రావు
9441046839

# వృద్ధోపనిషత్ కావ్యం ఆవిష్కరణ



డా. ఎన్. గోపి రచించిన వృద్ధోపనిషత్ కావ్యం హిందీ, ఇంగ్లీషు అనువాద గ్రంథాలను తెలంగాణా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ హైదరాబాద్ రవింద్ర భారతి లో ఆవిష్కరిస్తున్న దృశ్యం. చిత్రంలో కిన్నెర అధినేత మద్దాళి రఘురాం, శ్రీమతి సిరిసిల్ల చందన, కృతికర్త హర్షవర్ధన్, సభాధ్యక్షులు డా. వోలేటి పార్వతీశం, మూలకవి ఎన్. గోపి, ఆంగ్లానువాదకులు ఎం. శ్రీధర్, అల్లాడి ఉమ.

మానవ సంబంధాలను ప్రస్తుత కాలానికి అనుగుణంగా కొత్త కోణంలో ఆలోచన రేకెత్తించేలా ఉపనిషత్‌ల ద్వారా రచయిత గోపి చెప్పారని భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ప్రశంసించారు. రవీంద్రభారతి సమావేశ మందిరంలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి ఆచార్య ఎన్.గోపి రచించిన వృద్ధోపనిషత్ కావ్యం హిందీ, ఆంగ్ల భాషలలో అనువదించిన గ్రంథాల ఆవిష్కరణ సభ సోమవారం సాయంత్రం జరిగింది. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ కవి వి. హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ సేవాతత్పరులు హనుమారెడ్డి ఇకలేరు..

నేను, నాది అనే పదాలు చాలా క్లిష్టమైనవి. ఎందుకంటే ఈ సృష్టిలో నేను అనే పదం లేదు. ఎందుకంటే ఈ నేను ఎక్కడినుంచి వచ్చానో, ఎన్ని 'నేను' ల నుండి ఈ నా జీవి బయటకొచ్చిందో? తెలియదు. ఇప్పుడున్న నేను ఎవరికి చెందుతానో తెలియదు. ఇంతవరకు బతికింది ఎందుకో తెలియదు. ఇకపైన బతికేది ఎందుకో కూడా తెలియదు. ఏదో ఆశ ఈ నేను అనే పదాన్ని బతికిస్తుంది. కానీ ఆశ తీరినా మరొక ఆశ, మరొక ఆశ అలా ఈ శరీరమున్నంతవరకు ఏదో ఒక ఆశ మనల్ని వెంటాడుతూనే ఉంటుంది. కొన్నాళ్ళకు ఈ ఆశ, ఆశయంగా మారుతుంది. అపుడు ఈ నేను కనుమరుగైపోతుంది. వేలమంది 'నువ్వు' లతో కలిసి ఒక నవ్వుగా మారి సమాజానికి ఒక చిహ్నమై నిలిచిపోతుంది. అపుడు 'నేను' పదం కనుమరుగైపోతుంది. అలాగే 'నాది' అనే పదం కూడా నేను అనే పదం కంటే కడు స్వార్థమైనది. నీదయినా, మరెవరిదైనా అంతా నాదే అనడం అంత పాపం మరొకటి లేదు. ఏదీ నీది కాదు అని ఎన్నిసార్లు చెవుల్లో ఇళ్ళుకట్టి పోరుతున్నా ఇంకా నాది నాది అంటూనే ఉంటాము. ఒక రకంగా నాది అనుకోకపోతే బతకలేనంతగా మారిపోతాము. ఈ సృష్టిలో ఏదీ నాది కాదు అనుకుంటే మనిషి బతకలేడు. పుట్టినప్పటినుండి ప్రతీదీ ఉదాహరణకు అమ్మనాది అనడం మొదలుపెట్టి అంతా నాది అనే స్థితికి మనం చేరుకుంటాము. మనం ఎక్కడ్నించి వచ్చాము? వచ్చేటప్పుడు ఏమి తెచ్చాము? అనే మాటలు భగవద్గీత వాక్యాలు నిత్యం చదువుతూనే ఉంటాము. కానీ చదివేటప్పుడు నిజమే కదా అనిపిస్తుంది. దాన్ని దాటి వెళ్ళగానే మళ్ళీ మొదలు. అలాగని ప్రతి ఒక్కరూ నాది అనే భావమే లేనివారైతే విశ్వమంతా ఆశ్రమంగా మారిపోతుంది. అందుకే నేను, నాది అనే మాయ రూపమైన పదాల్ని మనిషిలోకి జొప్పించి రేపటిపై ఆశతో నిత్యం బతికేస్తుంటాము. సత్యాల్ని తెలుసుకున్నా కూడా ఇంకా ఇంకా అసత్యంలోనే ఉండిపోతుంటాము.. ఇదే జీవితం..!

ప్రముఖ సాహితీ వేత్త బి.హనుమారెడ్డి గారు వారి కుటుంబ జీవితాన్ని, సాహితీ జీవితాన్ని కలగలిపి ఒక మంచి గ్రంథం వేసుకుంటే ఈమె ఇలా అంటుందేమిటి అని అందరూ అనుకోవచ్చు కానీ..నేను ఈ గ్రంథంలో చాలా చోట్ల గమనించాను. వీరి ప్రతి ఆలోచనలోనూ ఉన్నది అదే! అది చదివిన వారికి అర్థమవుతుంది. వీరు ఎవరి జీవితం వారిది.. ఎవరి ఆలోచనలు వారివి అనే ధోరణిలోనే నిత్యం ఆలోచించడం నుంచే ఈ గ్రంథం వెలికి వచ్చిందని నా అభిప్రాయం. 78 ఏళ్ళ వయసు, 55 ఏళ్ళ వృత్తి జీవితం, 20 ఏళ్ళ ప్రవృత్తి జీవితం ఎంత గొప్పది? అందులోనూ అన్నేళ్ళ అనుభవాలు, అనుభూతులతో పాటు తనని తాను తవ్వుకోవడం.. అనే మాట ఎంత అద్భుతం? మనలోని మనల్ని మనమెప్పుడైనా చూసుకున్నామా? లేదే? వివేకానందుల వారంటారు. "నీతో నువ్వు మాట్లాడకపోతే ఒక మంచి మిత్రుడిని కోల్పోతున్నట్లే" అని. అలా అన్నారని మనతో మనం మాట్లాడుకుంటూంటే పిచ్చివాడు అంటారు. అందుకే అలా కాకుండా మనలోకి మనం చూసుకోవడం అంటే మనల్ని మనమే ఒకసారి తరచి వెనక్కితిరిగి గడిచిన జ్ఞాపకాలను తరచి గుర్తుతెచ్చుకోవడం అనే ప్రక్రియలో వీరి ప్రయత్నం అనిర్వచనీయం. ఇందులో అనేక ఆనందాలు ఉన్నాయి. అనేకానేక ఆవేదనలు ఉన్నాయి. వాటన్నింటినీ కలబోసి మనతో పంచుకున్నారు. వీటిని వివరణ ఇస్తూ నేను రాయాలంటే మరో 200 పేజీల గ్రంథాల్ని రచించాల్సి వస్తుంది కనుక క్లుప్తంగా వీరు పంచుకున్న ఆ వివరాలను మీ ముందు ఉంచుతాను.



ఈ గ్రంథంలో వీరు తమ జీవితంలోని దశల్ని కూలకంషంగా వివరించారు. వీరు తమ **ప్రాథమిక జీవితం, వృత్తి జీవితం, కుటుంబ జీవితం, సామాజిక జీవితం, సాహిత్య జీవితం, ప్రకాశంజిల్లా రచయితల సంఘం, పరిచయాలు, కొన్ని అలవాట్లు, అవలోకనము** అంటూ తొమ్మిది విభాగాలుగా వీరు పొందుపరిచారు. ప్రాథమిక జీవితంలో..వీరు జననం, తల్లితండ్రులు, వీరు జన్మించిన అద్దంకి గ్రామ పంచాయితీలో(ఇప్పటి అద్దంకి పట్టణం) రాజులేలిన వైభవం వాటి తాలూకు రాజకీయాలు తెలిపారు. మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించి పెంకుటింట్లో టేకుతో కట్టిన దూలాల ముంగిలి, గానుగ సున్నం పూతలు. సగర్వంగా చెప్పుకోదగిన పునాదులు, అనే ఇంటిని వర్ణిస్తుంటే ఆ చిత్రాల్ని చూస్తుంటే ఎంతో ఆనందంగా అనిపించింది. పాతకాలపు ఇళ్ళకు ఆనందాలు ద్వారబంధాలైతే, ఇప్పటి ద్వారబంధాలకు బంధాలే కరువయ్యాయి కదా అనిపించింది. వీరి చిన్నతనపు ముచ్చట్లు, విద్యాభ్యాసం, అక్కచెల్లెళ్ళతో అనుబంధాలు ఒకటేమిటి ప్రతీదీ ఎంతో అద్వితీయంగా వర్ణిస్తూ వివరించడం చదువుతుంటే అక్కడే ఉన్నట్లుగా అనిపించింది. అలాగే వృత్తిజీవితంలోని వారి ఆశలు, ఆశయాలు, ఎదురైన సంఘటనలు, వేదనలు, ఆనందాలు అన్నింటినీ వివరించారు. కుటుంబంలోని భార్య, పిల్లలు, జీవిత విధానం, ఒడుదుడుకులు, వీరి రాజకీయ జీవితం అన్నింటినీ విశదీకరించారు. స్వర్గీయ పాములపాటి వెంకటశివయ్యగారు నాటిన సాహితీ బీజాలను ఎలా సాహిత్యపు వృక్షాలుగా తయారుచేసుకున్నారో అని తెలిపే తీరులో రచించిన గ్రంథాలు **వెన్నెలపువ్వు(కవిత్వం), పల్లెకు దండంపెడతా(దీర్ఘకవిత) మావూరు మొలకెత్తింది (దీర్ఘకవిత), గుజ్జనగూళ్ళు (కవితలసంపుటి) వీక్షణం (దీర్ఘకవిత), వెన్నెలగీతం( వృద్ధాప్యం–దీర్ఘకవిత) పావని(దీర్ఘకవిత), వర్గకవి శ్రీశ్రీ(దీర్ఘవ్యాసం), మహిళ (దీర్ఘవ్యాసం), విద్యార్థి రాజ్యాంగం(2016), రిజర్వేషన్లు ( 2017), రెడ్డి వైభవం, (రెండు ప్రచురణలు) (2017 మరియు 2018)** వంటి అనేక విలువైన గ్రంథాలతో కూడిన వీరి సాహిత్య జీవితం, ఈ క్రమంలో ఏర్పడిన ప్రకాశం జిల్లా సంఘం విషయాలు, పరిచయాలు, అనుభవాలు వీటన్నింటినీ ఎక్కడా పొల్లుపోకుండా విశదీకరించి రచించడం విశేషం. ఒక వ్యక్తి తన వ్యక్తిగత జీవితానికంటే ఇతరుల జీవితాలలోని అంశాలకే విలువనిచ్చే సమాజానికి ఈ గ్రంథం తిరగెయ్యడం ద్వారా ఒకవిధంగా ఆదర్శవంతమైన జీవితాన్ని ఒకసారిచూసిన ఆనందం కలుగుతుంది. ఇది కూడా సమాజానికి మనం చేసే సేవే. అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ఒక వ్యక్తి ఆదర్శవంతమైన జీవితం జీవించడం అంటే మాటలు కావు. ఇప్పటికీ వీరంటారు "నాకు ప్రత్యేకమైన ఆంక్షలు ఏమీలేవు అనీ, నలుగురి మనసులలో నాలుగు క్షణాలైనా పరితుష్టిగా మెదలగలగడమే నా ఆకాంక్ష" అని. ఈ గ్రంథాన్ని తిరగేస్తుంటే.. వీరు కోరినట్లు నాలుగు క్షణాలు కాదు ఏకంగా నాలుగు కాలాలు గుర్తుండిపోతారనడంలో అతిశయోక్తి లేదు. ఇంతటి విజ్ఞాన ఖనులు మనసున్న వారు, సామాజికసేవకు ముందుండేవారు ఇప్పుడు మన మధ్య లేరంటే నిజంగా ఎంతో ఆవేదనగా ఉంది.

అటువంటి మంచి మనిషి, మనసున్న వ్యక్తి, ప్రముఖ సాహితీ వేత్త మరియు న్యాయవాది ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు బి. హనుమారెడ్డి ఆదివారం ఇక్కడ గుండెపోటుతో మరణించారు. ఆయన వయసు 78 మరియు అతని భార్య, ఒక కుమారుడు మరియు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత మూడురోజులుగా ప్రకాశం జిల్లా రచయితల సంఘం 9వ మహాసభలు వీరి ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. శనివారం రాత్రి కూడా ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న వీరు ఆదివారం తెల్లవారురఘామున గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు స్థానికంగా ఉన్న ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరు అక్కడే చికిత్స పొందుతూ ఉదయం 8.30 ని॥లకు తుదిశ్వాస విడిచారు. హనుమారెడ్డిగారు సుమారు రెండు దశాబ్దాలుగా ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులుగా ఉండి అనేక కార్యక్రమాలను నిర్వహించారు. అతను 'వర్గాకవి శ్రీ శ్రీ,' వెన్నెలా పూవు, 'మహిళా' తో సహా 30 కి పైగా పుస్తకాలను రాశారు. తాము రచించడమే కాకుండా అనేక మంది కవుల గ్రంథాలను, డా॥ సి. నారాయణ రెడ్డిగారి ఆత్మకథను వీరి ఆధ్వర్యంలో ప్రచురించారు. నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని ఎందరో సాహితీ వేత్తలతో పాటు ఆంధ్ర ప్రదేశ్ రచయితల ఏర్పాటుకు ఎంతో కృషి చేసిన విషయం అందరికీ విదితమే.

జీవితం ఏ నిముషంలో ఎలా సాగిపోతుందో తెలియదు. అలాగే ఎలా ఆగిపోతుందో కూడా తెలియదు. ఇటీవల కాలంలో ఎందరో ప్రముఖ సాహితీవేత్తలు మనల్ని వదిలి వెళ్ళిపోతున్నారు. మనిషికి మరణం తథ్యం. కానీ ఆ మరణాన్ని బట్టే ఆ మనిషి ఎలాంటివారో తెలిసిపోతుందనే పెద్దల మాటను తలుచుకుంటే గుండె బరువెక్కిపోతుంది. అలాగయినా వీరు ఉత్తములే. ఎంతో సునాయాస మరణమే. కాకుంటే ఒకటే అనిపిస్తుంది. ఈ కాస్త జీవితానికి ఎన్నో వాదాలు, ఎన్నో వివాదాలు, మరెన్నో వికారాలు. ఒక మనిషి మరణాన్ని చూసిన తర్వాతయినా ఎవరైనా కనీసం ఆ కాస్సేపయినా మారుతారా అంటే లేదు. ఎవరికి వారు తమకు తామే ఈ భూమిపై శాశ్వతమనుకుంటూ జీవించడం అనేది హాస్యాస్పదం. ఈ మాటలు ఎందుకంటున్నాను అంటే సన్మానం జరిగిన చోటే సంతాపం తెలియజేసారని తెలిశాక ఎంతో కలతగా ఉంది. ఇంతే జీవితం. హనుమారెడ్డిగారు తమ జీవితాన్ని ఎంతో ఆనందంగా, ఉపయోగకరంగా గడిపారు. అదే మనందరికీ ఆదర్శం. వీరి జీవితం అజరామరం.

– శైలజామిత్ర

## స్పందన !

అక్షరాల అల్లికతో
పదాల బంధంతో
భాషపై అనుబంధంతో
అనుభవాల మెళకువతో
ఇష్టంగా చెక్కే శిల్పులకు
ఇంపైన అక్షరసౌందర్యాలకు
ఆత్మీయులందించే
స్పందనలు,అభినందనలు
ఆశీర్వాదాలు, ఆశ్చర్యాలు
విమర్శలు, విశ్లేషణలన్నీ
సరస్వతీమాత అనుగ్రహంతో
ప్రాప్తమైన అలంకరణలై
మనసులో నిలిచిపోతాయి !!

ఆలోచనా సులోచనాలతో
అక్షరసేద్యంతో ఎదిగి
అనుగుణంగా ఒదిగి
కవనవనంలో వెలిసే
కవితా పాదులకు
సదుద్దేశ్యంతో తెలిపే
సన్మార్గాన్ని చూపే
స్పందనలన్నీ
దీపకాంతులౌతాయి !

ఆంతర్య ఖజానాలోని
అనంతమైన ఆలోచనలన్ని
తపో:నిష్ఠతో ఏకమై
సిరాచుక్కలతో మమేకమై
సరళ కవితామొక్కలై
అక్షర సొగసులద్దుకొన్న
పుష్పాల భావమధురిమలను
ఆనందంగా ఆస్వాధిస్తూ
అందించే స్పందనలన్నీ
అభిమాన పల్లకీలౌతాయి !!



– రాజేశ్
9440460490

## జయించే ఇచ్ఛ!

కొమ్మ మీది ఆకు
ఊరేగుతున్నది స్వ శక్తితో కాదు
ఒట్టి గాలి వాటమే!
నువ్వెన్ని చప్పట్లు చరిచినా
అది పండనిదే నేల రాలదు
రాలుగాలం దాపురించినప్పుడు
ఆకే కాదు కాయైనా రాలి పోవల్సిందే!
వచ్చిన ఏ వసంతమూ
చెట్టును పట్టుక వేలాడదు
నియమాన్ని పాటించి
నిశ్శబ్దంగా నిష్క్రమించాల్సిందే
రాజూ– రాజ్యమూ అంతే!
నిగ్రహం లేని చర్యలు
కాలాన్ని ముందుకు నెట్టవు
నీడనివ్వని చెట్టుకు
నేల మీద తావుండదు!
నెత్తిన నోరు పెట్టుకున్నంత మాత్రానా
చెట్టుకు వణుకు పుట్టదు
కాలాన్ని జయించే ఇచ్ఛ నీలోఉంటే
పెను తుపానులు సృష్టించాల్సిందే!!



– కోట్ల వెంకటేశ్వర రెడ్డి
94402 33261.

## భరతజాతి ఖ్యాతి

భరతమాత పాదాలకి వందనం చేద్దాము
భరతజాతి ఖ్యాతిని నలుదిశల చాటుదాము.

వేదాల సారము పంచేను జ్ఞానము
గీతోపదేశము చూపేను మార్గము
పురాణ పురుషులు అవతరించిన స్థానము
జగత్ గురువులకీ ఇచ్చెను జన్మము
మనదేశం అపూర్వ ఆధ్యాత్మిక నిలయము.

ఆర్యభట్ట సూచించేను అంతరిక్ష సూత్రము
లీలావతి పలికెను గణితశాస్త్ర గణాంకము
చాణక్యుడు తెలిపెను రాజనీతి తంత్రము
పతాంజలి చూపెను యోగశాస్త్ర విధానము
మనదేశం విలువైన విజ్ఞాన భాండాగారము.

స్వాతంత్రం తెచ్చింది శాంతి పోరాటము
అహింసయే అయ్యింది గాంధీజీ ఆయుధము
స్వాతంత్ర యోధులను చేసుకుందాం స్మరణము
వీర పుత్రులకు చేద్దాము అభివందనము
మనదేశం గొప్ప దేశభక్తికి నిదర్శనము.



– కందాళం రజనీకృష్ణ
సెల్:9487708043

## 4 మాటలు–విజన్ 2020

నిన్ను నీవు
ఓ మొక్కలా పాతుకో
అప్పుడు నీ లేలేత వేర్లు
నీ మూలాలను అన్వేషిస్తాయి
చెట్టు మూలాలకే
భూమి మూలాలభాష తెలుసు గనుక
ఈ సంవత్సర సంఖ్యాసమాహారం నాలుగు
అది మనోదేహశక్తులను భౌతికప్రపంచంతో
పెనవేస్తుంది
నీ గృహభద్రతనూ రక్షణావసరాన్నీ సంకేతిస్తుంది
ఇప్పుడది ఎంత అవసరమో నీకు తెలియనిది కాదు
అది స్థిరమూల్యాల విశ్వాసాల పునాదులను
గట్టిపరచే శక్తిని సమకూర్చుకొమ్మని సంకేతిస్తున్నది
అది వస్తువుల సహజమౌలికాంశాల స్థిరస్థితిని
ఆమంత్రిస్తున్నది
నీ ప్రతిభానైపుణ్యసామర్థ్యాలను విశ్వసించు
తథాస్తు దేవతల అనుగ్రహం తప్పక ఉంటుంది
నీపై నీ నమ్మకమే నీ శక్తిసామర్థ్యాలపై విశ్వాసమే
నీకు విజయాల బాట చూపుతుంది
ఇది శ్రామికవత్సరం
దేవుడైనా నీ పని నువ్వు చెయ్యమన్నాడు
శ్రమను నమ్ముకున్నవాడు చెడిపోడు ఓడిపోడు
శ్రమదీప్తి నీచెమట చుక్కలకాంతుల్లో ప్రకాశిస్తుంది
అది నిన్ను నిన్నుగా నిలబెడ్తుంది
నీ జాతినీ నీతినీ దేహాన్నీ దేశాన్నీ
సార్థకం చేస్తుంది



–తుమ్మూరి రాంమోహన్ రావు
సెల్ :.701522234

# అభ్యుదయ కవి అలిశెట్టి..

సాహితీ వీటిలో
వెలుగు దీపము
వచన కవిత్వంలో
అక్షర దీపము !

సమాజానికి దిక్సూచిగా
నిలిచాడు
అక్షర కవిగా
అభిమానాన్ని పొందాడు !

వాస్తవికత ఉట్టిపడేలా
కవితలు వ్రాశాడు
అందరూ మెచ్చుకునేలా
ఎదుగుతూ ఒదిగాడు !

జీవితపు అనుభవాలను
పాఠాలుగా మలిచాడు
జగతికి వెలుగులను
అందించాడు !

దోపిడీ సమాజానికి
చుక్కలు చూపాడు
సకల జనులకి
చైతన్యమై కదిలాడు !

కష్టజీవుల కోసము
పోరాడిన వాడు
సామాజిక దృక్పథము
కలిగినవాడు !

తన కలముతో
గారడీ చేసినాడు
జీవిత అనుభవంతో
కవితలు రాశాడు !

వ్యక్తిగత భావాలకు
ప్రాధాన్యత ఇవ్వలేదు
సంపాదన కొరకు
ఆరాటపడలేదు !

వేదన భరితమైన
కవితాక్షరాలు అందించాడు
విధికి ఎదురునిలిచిన
మహాకవిగా నిలిచాడు !

హృదయాన్ని తట్టి లేపే
శక్తిగల కవిత్వం
అహంకారులను మేలుకొలిపే
అద్భుతమైన కవిత్వం !

తానునమ్మిన ఆదర్శాలకు
కట్టుబడ్డాడు
మహిళలపై దాడులకు
అక్షర రూపమిచ్చాడు !

జీవిక కోసము
మాత్రమే సంపాదించాడు
పరుల కోసము
కలం పట్టాడు !

ఆలోచన దృక్పథాన్ని
పెంచిన వాడు
సామాజిక చైతన్యాన్ని
కలిగించిన వాడు !

ప్రకృతి నుంచి
నేర్చుకో మన్నాడు
చెట్టును ఉదహరించి
బోధించాడు !

తేలికైన మాటలతో
సత్యాన్ని వివరించాడు
మినీ కవితలతో
అందరిని ఆకట్టుకున్నాడు !

చిత్రకారుడిగా జీవితాన్ని
ఆరంభించాడు
కవిగా చైతన్యాన్ని
అందించాడు !

హైదారాబాదు నగరంపై
మినీకవిత్వం రాశాడు
జరిగే ఆన్యాయాలపై
చురకలు సంధించాడు !

మరణం నా చివరి
చరణం కాదన్నాడు
తన ఊపిరి
కవిత్వమే అన్నాడు!

ప్రక్రియలకు అతీతంగా
వ్రాశాడు
యువకవులకు ఆదర్శంగా
నిలిచాడు !

సౌందర్యం కాలిపోయి
మిగిలిన బూడిదన్నాడు
చీకటిలో చుక్కయి
మెరవాలని ఉందన్నాడు !

నిరంతరం ప్రవహించే
అక్షార చైతన్యం
సామాన్యుడిని రగిలించే
అసమాన కవిత్వం !

సమాజ వాస్తవికతకు
అద్దం పట్టాడు
ధ్వంసమవుతున్న విలువలకు
స్పందించాడు !

ప్రలోభాలకు లోను
కారాదు అన్నాడు
వచన కవిత్వంలోను
నవీనమార్పు తెచ్చాడు !

చిన్న వయసులో
జీవితాన్ని చదివాడు
భావాలు మనసులో
దాచక బయటపెట్టాడు !
కళ్ళముందున్న ప్రపంచాన్ని
కవితావస్తువుగా స్వీకరించాడు
పదునైన భావాలని
గుండెల్లో కి గుచ్చాడు !

అలిశెట్టి వచనానికి
తిరుగులేదు
తన పొట్టికవితలకి
ఎదురు లేదు !

శిథిల ప్రపంచాన్ని
పునర్మించాలన్నాడు
విద్యార్థి లోకాన్ని
మేల్కొలపాలన్నాడు !

సంక్షిప్త భాషా పటిమని
ఎన్నుకున్నాడు
కవిత్వమే తనబలమని
చాటాడు !

మనిషిగా స్పందించే
మానవతా కుటీరం
అశేష పాఠకులచే
కొనియాడబడిన కలం !

లోకంలో అన్యాయాలకు
నిరసనగా కలమెత్తాడు
వృత్తికి నిబద్ధతకు
ప్రతీకగా నిలిచాడు !

శ్రీశ్రీ తరహాలోనే
జనాన్ని మేల్కొలిపాడు
తన కవితలతోనే
అజేయుడయ్యాడు !

కెమెరా ముందు
సృజనాత్మకత
కుంచె ముందు
రంగుల కలబోత !

అక్షర సాయుధంచేసిన
కవితా మాంత్రికుడు
మార్పును ఆకాక్షించిన
ఆధునిక కవివర్యుడు !

మూడు దశాబ్దాలు
గడుస్తున్నా మినీకవితలు
నిత్య పరిమళాలు
అలిశెట్టి కవితలు !

వేదనా భరితమైన
కవితాక్షరాలు
బతుకులోంచి పుట్టుకొచ్చిన
వాస్తవాలు !

సంఘర్షణ నుంచి
పుట్టుకొచ్చిన అక్షరాలు
ప్రజలపక్షం వహించి
రాసిన శిలాక్షరాలు !

చచ్చిబతికే జీవాన్ని
గురించి రాశాడు
మధ్యతరగతి జీవితాన్ని
తేటతెల్లం చేశాడు !

పాఠాల రూపంలో
పుస్తకంలోకి వచ్చాడు
కవన వనంలో
ఎర్రపూలు పూయించాడు!

మూడుపాళ్లకు పైగా
మినీకవితలు రాశాడు
అక్షర ధనికుడిగా
ఖ్యాతి గడించాడు !

జీవితమనే పేరుతో
బడిపిల్లలకు చేరువయ్యాడు
నిప్పుకణికలాంటి అక్షరాలతో
ఉషోదయపు భానుడయ్యాడు !

మృత్యువు దాడిచేసిన
అక్షరంతో జీవించాడు
క్షయ చుట్టుముట్టిన
ఓడి గెలిచాడు !

రక్తరేఖ కవితలతో
సామాన్యులకు దగ్గరయ్యాడు
సామాజిక విలువలతో
రచనలు చేశాడు !

నిరంతర సాధనతో
ఒడిసి పట్టుకున్నాడు
పదాల పొందికతో
మేటి అనిపించుకున్నాడు !

హింసా రాజకీయాలను
నిరసించాడు
ధ్వంసమైపోతున్న విలువలను
కాపాడమన్నాడు !

బూర్జువా దోపిడీదారులపై
కవిత్వాన్ని రాశాడు
అరాచక శక్తులపై
కలమనే శరమెత్తాడు !

భూస్వాముల కక్షగట్టినా
కలం వీడలేదు
అధికారం వెక్కిరించినా
లెక్క చేయలేదు !
నిప్పులో కాలిపోని
అక్షర గని
ఎవరూ మరువని
నికార్సైన మేధోగని !

మానవతా విలువలు
పెంపొందించాడు
హింసా రాజకీయాలు
నిరసించాడు !

నిత్యజీవన సమస్యలకై
స్పందించాడు
నిమ్నవర్గాల కొరకై
నడుం బిగించాడు !

జన్మదినం రోజున
కన్నుమూశాడు
అందరి మదిలోన
సుకవి గా నిలిచాడు !

*(ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి మరియు వర్ధంతి సందర్భంగా అక్షర నివాళులు )*



**– బండారు సునీత**
9440671530

## భూపాలరాగం

చుట్టూ ఆవిష్కృతమవుతూ దృశ్యం ఒకటి
మనసు దోచుకుంటోందా...కలవరపెడుతోందా...
ఆకాశం కంట కన్నీరు రైతుకు శాపమంటున్నాడో మనిషి

చీకటి చీల్చే ప్రయాణంలో ఒంటరితనం
నావచుక్కానిలాంటిదే...
ముసిరే జ్ఞాపకాలను చెదరగొట్టే ధ్వని తరంగం
తీతువుకూతలానో వాహనాల రొదలానో వెంటాడుతుంది...

అంతేలేని గమ్యంలా ఆలోచనలు తెగవు
తెగులుపట్టిన పత్తిచేలు రైతుకు దుఖాన్నిచ్చినట్టు
దిగులు మేఘాలు కప్పుకున్న మనో ఆకాశం
అమావాస్య చీకట్లను దాచలేకపోతోంది...

ఏదైతేనేం పయనమాగదు...పాట పల్లవీ ఆగదు..
పారేఏరులా జీవితం పరుగాపదు
క్లేశాలు కోపాలు వచ్చేపోయే వర్షపు మేఘాలే
సంబరమో అంబరమో పలకరిస్తూనే ఉండాలి...

సంశయమో అతిశయమో తినేస్తున్నవేళ
నేతగాడినల్లుకునే పడుగూ పేకలా
పకపకనవ్వులే ఆలోచనల కలుపునేరేస్తుంటే
కళ్ళనిండా తన్మయత్వపు తడి
మూగపోయిన గుండెలో భూపాలరాగమవుతుంది



**–సి.యస్.రాంబాబు**
9490401005

## హృదయం ఘోష

సర్వమత సామరస్య సమ్మేళనము యీ దేశం
ఉషోదయ సోయగాలు సరాగాలు ఆడుతూ ఉంటే
మనసు పలికే మౌన గీతలు
పవిత్ర నమాజ్ ఒక వైపున
క్రైస్తవ ప్రార్ధనలు మరోవైపున ,
కోనేటి గట్టుపై కొలువైన కోదండ రాముని
గుడి గంటల ధ్వనులు మరోవైపు
ఏ దేముడైతె ఎమి భక్తి భావం
అందరి గుండెలలో గుస గుసగుసలు చేస్తుంది
పవిత్రంగా ప్రతి దినం గడపాలని
మేలుకోలుపుతూ సుద్దులు చెబుతోంది

అందరి మనసులు మంచి వైపు
పరుగులు తీసే ఉదయం ప్రతి హృదయం
పచ్చని చేలు పరవశంతో పదనిసలు పలుకుతుంటే
వగలాడి వాగులు వంకలు వయ్యారాలు పోతు
పరవళ్లు తొక్కుతూ పలక రిస్తున్నాయి
నాగరికత నేర్పిన నదుల
అలల నాట్యాల వయ్యారాలు
మిణుకు మిణుకు మని కనిపిస్తున్న
చలిమంటల వెచ్చదనం
కొత్త జంటల కౌగిళ్ళలోని
సెగలను తలపిస్తున్నాయి
తెలిమంచు పరదాలపై చిత్ర విచిత్రంగా
విరిసి మురిపిస్తున్న కుసుమ సౌరభం
నీటిలో నిండుగా విరిసిన కలువ కన్యల సొగసుపై

మోజుపడి తమకంతో ఎగురు తున్న తుమ్మెదలు
అందానికి ఆనవాలుగా నిలిచి పులకరించే ..
పల్లె పడుచులు , పచ్చని పైరులు .....

హరిదాసుల దీవెనలు ,గొబ్బిళ్ళ పలకరింపులు ,
చెక్కని సిల్పతోరణాలతో సయ్యాట లాడుతు
కనువిందు చేస్తున్న మేఘమాలికలు
వయ్యారంగా ఎగిరే గాలిపటాల మధ్య
వగలు బోతున్న తునిగ జంటలు
వాన నీటిలో పరుగులు పెట్టె కత్తి పడవలు
పచ్చని చేలలో యింటి గుమ్మాలలో పిచ్చుకల
హాయి గొలిపే సందడులు
పసి హృదయాలు కొడుతున్నకేరింతలు

కాటేసే కార్ఖానా కంపు గుప్పు మంది
అవయవాలను నుజ్జుచేసే రైలు బళ్ల భయం
మెదడుకు చిల్లులు చేసే సెల్లు లొల్లినడుమ
తాగే నీటికి ,పిల్చే గాలికి కూడా
చేయవలసి వస్తున్న మల్లయుద్దాలు
గుర్తుకు రాగానే గతకాల గమ్మత్తుల నుండి
మనసు ఉలికి పడి పరుగులు తీస్తోంది

**–సి. హెచ్.వి.లక్ష్మి**
సెల్: 9493435649

## కవిత్వం

మనసుకు గాయమైనపుడల్లా గేయమై
లేపనం రాసి సేద తీర్చే దివ్య ఔషధం
స్వాంతన చేకూర్చే స్నేహ పరిమళం కవిత్వం

బాధాతప్త హృదయాలకు భరోసా ఇస్తూ
పిల్లతెమ్మెరల ఆహ్లాదాన్ని కలిగించేది
కష్టాలను ఇష్టాలుగా మార్చే కావ్య కన్యక కవిత్వం

కార్మిక, కర్షక వెతలకు బాసటగానిత్యం నిలుస్తూ
వారి స్వేద బిందువులకు ఆత్మ బంధువులయ్యేది
నేటి వ్యవస్థలో వారి పక్షాన పోరాడేది కవిత్వం

ప్రజాస్వామ్య విలువలు వలువలు కోల్పోతే
ప్రజల సాధక బాధలను వెలుగెత్తి చాటి చెప్పేది
నాయకుల కుటిలత్వాన్ని నిగ్గుతేల్చేది కవిత్వం

ముష్కరులు దేశం పై బరి తెగించినపుడల్లా
సాయుధ దళాల వెన్నుతట్టి చైతన్యం నింపేది
భారతీయ ఐక్యతను దేశ సరిహద్దులో నిలిపేది కవిత్వం

కామాంధుల పైశాచికత్వానికి బలౌతున్న
ఆడబిడ్డల మాన,ప్రాణాలకు కవచంగా నిలిచేది
ఆడది అబల కాదు సబలని స్ఫూర్తినిచ్చేది కవిత్వం



**–కయ్యూరు బాలసుబ్రమణ్యం**
9441791239

## ప్రేమ

కనులు – కనులు కలిసిన కమనీయత – ప్రేమ
మనసులు కలసిన మమతల కోవెల – ప్రేమ
అనూహ్యమైన అనురాగపు అభిషేకం – ప్రేమ
అమూల్యమైన అన్యోన్యతల అల్లికల ఆనందం – ప్రేమ

కులగోత్రాలతో పని లేని కమనీయ ప్రమోదం – ప్రేమ
దురుసు తనాన్ని దరిచేరనీయని దగ్గరితనం – ప్రేమ
సలక్షణమైన – క్రమ శిక్షణతో మెలిగే పెద్ద బాల శిక్ష – ప్రేమ
చిటికెన వేలు పట్టుకుని – చిరునవ్వుతో మసలేది – ప్రేమ

అనుక్షణం – అనురాగాన్ని – అందిపుచ్చుకునేది – ప్రేమ
హుందాతనపు బాసటతో – హృదయవీణలు మీటేది – ప్రేమ
మారేడు దళమంటి మానవీయతను మారాకు వేయించేది – ప్రేమ
కల్మషమే లేని కమనీయ కల్పతరువు – ప్రేమ

అభిమానాన్ని అశిధారగా అమూల్యంగా ఇచ్చిపుచ్చుకునేది – ప్రేమ
మనసును హత్తుకునేలా చేసే మధురాను భూతి – ప్రేమ
కమనీయంగా కబుర్లాడుతూ – కాని పన్లు చేయనివ్వనిది – ప్రేమ
కన్ను కన్ను కలిసే – బంగరు కలలు ముందు నిలిచే మధురిమ – ప్రేమ



**–లంకా వెంకట సుబ్రహ్మణ్యం**
సెల్: 94404 48650

## ముగ్గు చుక్కలు

వాళ్ళ మునివేళ్ళలో
ఏ సౌందర్యం దాగి ఉందో గాని
ముగ్గు చుక్కలతో పొక్కిలైన వాకిళ్లను
అందమైన లోగిళ్ళుగా మారుస్తారు
వాళ్ళ చేతుల్లో ఏ జీవకళ
తొణికిసలాడుతుందో గాని
వట్టిపోయిన జీవితాల్లో అందమైన
రంగవల్లుల్ని సృష్టిస్తారు.

వాళ్ళ కళ్ళల్లో ఎన్ని
ఇంద్రధనస్సులున్నాయో కాని
ప్రకృతినంతా వంటి మీద చీరలా
చుట్టుకొని పంటపొలాల నుండి
వంటగదుల దాకా..
పరమాన్నం అవుతారు!
వాళ్ళు పేడముద్దలను
గొబ్బెమ్మలు చేసినట్లు పిల్లల
తలలపై రేగిపల్లను పోసి
భవిష్యత్తును కలగంటారు
కానీ
భోగిమంటల్లో కాలిపోవాల్సిన
ఆదిపత్యాల్లో
'సమతా–దిశ'ల్లా
రాలిపోతుంటారు.

*(సం'క్రాంతి' వెలుగు నింపాలన్న ఆకాంక్షతో..)*



**– సహచరి**
సెల్: 9440970456

## సుపాలకులకే నీ ఓటు.. !

ఓట్లకునోట్లిక చేటు
నీ జీవిక కదియె పోటు
ఐదు వత్స రాలవరకు
పడరా!పడరాని పాట్లు.. !!

వాగ్దానాలకు పొంగకు
మద్యానికెపుడు లొంగకు
ప్రజాసేవ సాధకులకు
ఓటువేయుటకు జంకకు..!

రాజకీయమొక తంత్రం
అడుగడుగునకుతంత్రం
తెలివితప్పి నీ ఓటేస్తే
కోల్పోతావ్!స్వతంత్రం..!

వజ్రాయుధం మన ఓటు
అవినీతి పరులకు పోటు
నీతిపరులకే స్తేనే...
ప్రగతి సుపాలనకు దీటు..!

ఆలోచించి ఓటెయ్యి
అభివృద్ధికి మాటియ్యి
మందువిందులన్ని మర్చి
సుపాలకులకే చోటియ్యి...!!!!



**–డా. గన్నోజు శ్రీనివాసాచారి**
8555899493

## ఒక దృశ్యం

మట్టిలోంచో
మనసులోంచో
కొన్ని వాక్యాలు పుట్టుకొస్తాయి

పచ్చని బతుకులోంచో
వెచ్చని తలపులోంచో
కొన్ని పద్యాలు ప్రవహిస్తాయి

పిట్ట పిలుపులోంచో
చినుకు తడిలోంచో
కొన్ని పాటలు పల్లవిస్తాయి

సుదూర తీరాల నుండి
రాత్రంతా
ఎగిరొచ్చిన అక్షరాల పక్షులు
ఉదయానికల్లా
మనసు తీగల మీద వాలిపోతాను
కళ్ళ కిటికీలు తెరిచినప్పుడల్లా
రంగురంగుల రెక్కల్ని కదిలించి
దిగులు మబ్బుల్ని చెదరగొడతాయి
అద్భుత వాక్యాల కవకువలతో
మేలుకొలుపు స్వరాలు పాడతాయి

ఎక్కడెక్కడి వాక్యాలో
వాకిట్లో ముగ్గుల్లా మెరుస్తాయి
ఎక్కడెక్కడి పద్యాలో
కమ్మని కాఫీ కప్పులా పలకరిస్తాయి
ఎక్కడెక్కడి పాటలో
పెదాల మీద పరుగులు తీస్తాయి
ఇదో నిత్య కృత్యం
అక్షరాలతో నిర్మించుకున్న
అందమైన ప్రపంచ దృశ్యం!



**– సాంబమూర్తి లండ**
9642732008

## సంక్రాతి

మకరరాశి లోనికి సూర్యుని రాకతోనే
ప్రారంభం మూడు రోజుల సంక్రాంతి
ముచ్చట గొలిపే తొలి తెలుగువారి పండుగ

భోగితో ప్రారంభమై భోగభాగ్యాల నందిస్తూనే
కళ కళ లాడే రంగవల్లులతో అలంకరిస్తూ
ముంగిట గొబ్బిళ్ళతోఅందంగా సంక్రాంతి ముగ్గులు

గాదుల నిండా ధాన్య రాశులతో శోభిల్లుతూనే
భక్తి శ్రద్దలతో పితరులకు తర్పణాలిస్తూ
సాగిపోయేటి ఈ తెలుగు వారి పర్వదినం

హరిదాసులు, జంగమ దేవరల సందడితోనే
డూ డూ బసవన్నల రాక తో సాగేను
ముంగిట కలియతిరుగు సమయం /తరుణం

పిల్లా పాపల చేతిలో గాలి పటాలతోనే
ఆనందోత్సహాలు వారిలో వెల్లివిరియిస్తూ
కోడి పందాలతో వేడెక్కేటి వాతావరణం

కొత్త అల్లుళ్ల రాకతో, బావా మరదళ్ల సరసాలతోనే
కుటుంబా ల్లో ఉప్పొంగే ఆనందో త్సహాల హరివిల్లులు
సంక్రానీతి మా లక్ష్మీ కొలువైన బంగారు లోగిళ్ళు

తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలతోనే
జాతిసమైక్యతకు దర్పణం పడుతూ
తొలి పండుగగా జరిపేటి పెద్ద పండుగ



**– కె. శైలజా శ్రీనివాస్**
8019736254

## సినీవాలి-కనిపించని వెలుగు రేఖ

గగనమంతా తానై తిరుగుతూ
వెన్నెలలు పంచుతూ
రాత్రివేళ అందాన్ని ఒలకబోస్తూ
దినదినాభివృద్ధి చెంది
పున్నమి నాడు
పూర్తి రూపంతో మెరిసి మురిసిపోతూ
ప్రతిరోజూ జగమంతా కనిపించే జాబిల్లి!!

ఏదో బలహీనత చీకటి చుట్టేసి
రోజుకు రోజు అందం తగ్గి
కళావిహీనమైన మింటి అందగాడు
అమవసలో నల్లపూసఅయినా
తెలవారే బతుకులో మొలిచిన
ఒక సన్నని కాంతి రేఖ పదహారో కళ
అభ్యుదయ చిహ్న రేఖ!!

కష్టసుఖాలు సహజం
సుఖంలో పొంగడం
దుఃఖంలో కుంగడం
కష్టాల కడలిలో ఈదులాడుతున్న వేళ
దారితెన్నూ కనిపించని కటికచీకట్లో
అంతరంగంలో పొటమరించే
సన్నని చైతన్యపు రేఖ
అభ్యుదయానికి నాంది
షోడశకళానిధి మనకిచ్చే స్ఫూర్తి!!

అపజయమేదురైనా కుంగిపోక కుళ్ళిపోక
ధైర్యాన్ని కూడదీసి
తనువంతా నింపుకుని
దినదినాభివృద్ధితో సాగుతూ
విజయం సాధించి
వెండి వెన్నెల చంద్రుడివై వెలుగు!

చేతగాని చీకటిని తిట్టుకుంటూ కూచునే కంటే
చైతన్యమనే చిరుదీపమైనా వెలిగించ
జీవనగది కాంతివంతమై
అందరికి వెలుగులు పంచ
బ్రతుకు వెన్నెలమయమౌతుంది!!



**–డా.చీదెళ్ళ సీతాలక్ష్మి**
9490367383

## మధురవాణి

ఇంటితిండి మరచి హోటల్తిండి మరగి
ఇంటితిండికి దూరంగా ఉండుట తగదన్న
ఇంటితిండియే మన ఆరోగ్యానికి మంచిదని
పెద్దలు చెప్పిన మాట నిజమన్న.

సంసారం మరచి వ్యభిచారం నేర్చి
సంసారమునకు దూరం అగుట తగదన్న
సంసారమే భారతీయ సాంప్రదాయ జీవితమని
పెద్దలు చెప్పిన మాట నిజమన్న.

గతమును మరచి భవిష్యత్తు ఊహించి
గతమును మరచుట మంచిది కాదన్న
గత అనుభవాలే భవిష్యత్తుకు బాటలని
పెద్దలు చెప్పిన మాట నిజమన్న.

దైవారాధన మర్చి వ్యక్త్యారాధన చేసి
దేవుని మర్చుట మంచిది కాదన్న
దేవుని ఆరాధనయే ముక్తికి సోపానమని
పెద్దలు చెప్పిన మాట నిజమన్న.

మానవత్వం మర్చి దానవత్వం నేర్చి
మానవత్వము మనం విడుచుట తగదన్న
మానవత్వమును మించిన మతము లేదని
పెద్దలు చెప్పిన మాట నిజమన్న.



**–జాధవ్ పుండలిక్ రావు**
9441333315

## ఓటరులరా మేలుకోండి!

అంగబలాన్ని చూసి ఓటువేయకండి
అర్హత గలవారినే గెలిపించండి
ధనానికి లొంగితే
బ్రతకడం కష్టం అని తెలుసుకోండి
చెప్పుడు మాటలు వినకండి
ఆదుకునే వారికి ఓటువేయండి
ఓటు హక్కును తాకట్టు పెడితే
మాట్లాడే హక్కును
కోల్పోతారని గుర్తించండి
ఎన్నికల వ్యాపారంలో ముడిసరుకుగా
మారితే బ్రతకడం కష్టమని తెలుసుకో
కష్టపడితేనే
ఫలితం దక్కుతుంది తెలుసుకో
ఆలోచించి ప్రతినిధిని ఎంచుకో
నీ అమూల్యమైన
ఓటు వేసి గెలిపించుకో
ఓటుకు నోటు చెల్లదని నిరూపించు



**–అనిత దావత్**
9394221927

## తెలివి తెల్లారుతోంది

నోటివ్వందే ఓటివ్వం
ఇచ్చాక సేవించటల్లేదని
పితూరీ చేస్తాం ?
వాడు......
సంపాంచుకోటానికి
ఖర్చుపెట్టాడు...
నోటివ్వటమే కాక సేవ కూడా చేస్తాడా ?
ఆశకి అంతుండాలి !
నువ్వు నోటుపుచ్చుకోకుండా
ఓటిస్తే ?
ప్రశ్నించే హక్కును కలిగుంటావు !
ఎప్పుడు నోటును ఆశించావో ?
అప్పుడే నీ హక్కును కోల్పోయావు !
ఇంకా అయిదేళ్ళూ
వాడు ఎలా ఉతికితే అలా
బండలకి కొట్టుకో !
నోరెత్తకు ?
అతి తెలివిని చూపకు !
నోటుకోసం నోరుతెరిచినప్పుడే
నీ తెలివి
తెల్లారిందని తెలుసుకో !
మరి మాట్లాడక మౌనంగా ఉండిపో ...

**–డా. చింతలపాటి మురళీ కృష్ణ**
+61 431 368 156. ఆస్ట్రేలియా.

## నేటి నిజాలు

పేదరికం నిజం.. వృద్ధాప్యమూ నిజం
కానీ.. బంధాలు అనుబంధాలే అబద్ధం
తొమ్మిది మాసాలు మోసిన నీ రుణం తీర్చుకోలేక
మానవీయతను విస్మరించిన నీ పేగుబంధం
నిన్ను ఒంటరిగా గెంటేసింది
స్వార్థంతో.. నీ ఆకలి నీవే తీర్చుకోమంది
రోడ్డునపడ్డ నీ బతుకు అగమ్యగోచరమయ్యింది

నా జన్మగొప్పదంటూ విర్రవీగే ఈ మనిషి జన్మ
పశుజన్మ కంటే హీనమేకదా ... ?

- కెరె జగదీష్



**నేటినిజం** చందా వివరాలు
ప్రతి వారం ప్రచురిస్తున్న 'సాహితీ కెరటాలు' గల 'నేటినిజం' 260 సంచికలు + పోస్టల్ ఛార్జీలు కలుపు కుని **5** సం॥రాలకు రూ.**700/–**, **10** సం॥రాలకు రూ **1200/–** మీ చందాను 'నేటినిజం' తెలుగు దినపత్రిక పేరిట ఎం.ఓ. లేదా డిడిగానీ, ఈ క్రింది అడ్రసుకు పంపగలరు.
'నేటినిజం' దినపత్రిక, ఎస్ఆర్టి–74, జవహర్‌నగర్,
హైదరాబాద్–500 020.



పుస్తక సమీక్ష

# ఆధ్యాత్మికతను మనిషిలో పెంపొందించే ఆచార్య మసన చెన్నప్ప “సమదర్శనం”






భగవంతుడు సర్వాంతర్యామి. జగదుత్పత్తి స్థితి సంహార లీలానాటక సూత్రదారుడు. యోగముద్రలో ఉండి సకల చరాచర జగత్తునంతయు బాహ్యాభ్యంతరములో నిండి ఉన్నాడు. భగవంతుని చేరుటకు గల మార్గాలలో జ్ఞాన మార్గము, నిష్కామ కర్మయోగము, రాజయోగము, భక్తియోగము ముఖ్యమైనది. ఈ మూడు యోగాలలో భక్తునికి భగవంతునికి అనుసంధానమైనది, సులభమె నది భక్తి మార్గమే.

ఆచార్య మసన చెన్నప్పగారి మానసంలో ‘‘సర్వాం తర్యామి’ విహరిస్తు మానవ సమాజానికుపయోగపడే ఆధ్యాత్మిక భావనల రూపకల్పన చేయించగా రూపుదిద్దుకొన్నదే ముప్పది రెండు ఆధ్యాత్మిక వ్యాసాల సంపుటి “సమ దర్శనం”. ఆచారాలు మనమాచారి స్తున్నా, ఆచరిస్త లేకున్నా, స్మరించుకోవడం స్ఫురింపజేయడం తెలిసిన వారి కర్తవ్యం గదా!

ఈ మానవ జన్మ మనకు లభించడం పరమాత్మ అనుగ్రహించిన వరం. ఉన్నా జన్మల్లోకెల్లా అతి ఉత్కృష్టమైనది, విలక్షణమైందీ, విశిష్టత కల్గిందీ మానవజన్మ. జీవుడు జన్మ జన్మల్లో చేసుకున్న పాప పుణ్యాల్ని పరిగణలోకి తీసుకుని, జన్మరాహిత్యం కొరకు భక్తి విశ్వాసాలతో పరమాత్మకై పరితపిస్తు మనుగడ సాగించాలి. అందుకు మానవుడు తనజన్మ సార్థకం చేసుకోవాలంటే, మనకు సమయం దొరికినప్పుడల్లా భగవంతుని సేవ చేస్తూనే ఉండాలని ఉపనిష్యత్తులు బోధిస్తున్నాయి.

నవ రసాలలో భక్తి రసం వొకటి. ఈ రసాన్నా స్వాధించే వారు ఇహపర సుఖాలనందగలరనేది వేదసారం. వేదములోని పనసల నుదహరిస్తు సంస్కలతాన్ని, తెలుగులో అనువదించి సునాయాసంగా విషధీకరించాడు ‘సమదర్శనం’లో చెన్నప్పగారు. సృష్టికి ముందున్నవాడు సనాతనుడు, సృష్టిని నడుపుతున్నవాడు అధునాతనుడు, రేపటికి రూపం లేకున్నా కాపాడుటానికో, కాలరాయటానికో కాల రూపంలో సంచరించనున్నవాడు విశ్వనాథుడు. ఓంకార రూపుడు అతడు కర్మఫల ప్రధాత. మనం కర్మ ఫలభోక్తులం కనుకనే తన తొలి వ్యాసంలో “యేనేదం భూతం భువనం భవిష్యత్ పరిగృహీత మమృతేన సర్వమ్’’ (యజుర్వేదం 34-4) ఆదిమధ్యాంత రహితుడైన పరమేశ్వరుణ్ని మనం స్మరించాలని, అందుకు యజుర్వేదం “ఓమ్ క్రోతస్మర” (40-15). ఓం కారమునుచ్చరించవలెనని తెలిపినాడు.

మనసు త్రిగుణాత్మకమైనది. సాత్వికం, రాజసం, తామసం. వీటిలో సాత్త్వికం ఉత్తమమైనది. ఈ త్రిగుణాత్మకమైన కర్మల్లో సాత్త్విక సుఖమే శ్రేష్ఠమైనదని మనస్సు నిర్మలత్వం చేత లభించే సుఖమే సాత్త్విక సుఖం. నిర్మలమైన భక్తిచే భగవంతుడు ప్రసన్నుడు కాగలడు. అందరికి అందుబాటులో ఉన్నది భక్తి మాత్రమే. భక్తి మార్గం మనకు తెలిసిన సులభమార్గం మానవునిలోని భక్తి భావన పెరిగి ఉన్నత పరాకాష్ఠ చేరుకొన్నప్పుడు వాని ఆత్మ, పరమాత్మలో విలీనం కావాలని, లీనమై పోవాలని ఆరాటపడుతుంది. భక్తి మార్గంలో కొంచెం లోతుకు వెళ్ళినప్పుడు భగవంతుణ్ణి చూడాలనే తపనలో మనసు ఉవ్విళ్ళూరుతుంది. శిరస్సులోని మనస్సును జయిస్తే సర్వం సాధ్యమవు తుందట. దానిపై సదా అరిషడ్వర్గాలు దాడి చేస్తుంటాయని వాటి ఆట కట్టించిన వాడే మహాత్ముడంటారు. మనస్సును భగవంతునివైపు తిప్పి మోక్ష మార్గాన్ని అనుసరించమని మనోజయం మంగళకరమనే తత్త్వాన్ని “మనస్సు” అనే వ్యాసంలో విషధీకరించారు ఆచార్య మసన చెన్నప్పగారు.

‘రాజు’లో మిత్రులు శత్రువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని,అహంకారముండరాదని సామ, దాన, భేద దండోపాయాల ననుసరించాలని, ‘గురువు’లో భౌతిక శరీర ప్రదాతలు తల్లిదండ్రులైతె జ్ఞాన ప్రదాత గురువని, పోషణ రక్షణకన్నా వారివల్ల లభిస్తె క్రమశిక్షణ- విద్యా కౌశల్యం, కళా నైపుణ్యం గురువు వల్ల ప్రాప్తిస్థాయన్నారు. “త్రయ పురుషస్యాతి గురవోభవన్తి” మాత, పితా, ఆచా ర్యశ్చ” అని మానవునికి తల్లి,తండ్రి, ఆచార్యుడు ఈ ముగ్గురే గురువులు. ప్రతి వ్యక్తికి తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులే గొప్పవాళ్ళుగా కనిపించాలని, జీవితంలో జ్ఞానోదయాన్ని కల్గించి సంస్కారమును నేర్పిన గురువుకంటె మరెవ్వరు ఎక్కువ కాదనే హితాన్ని వ్యక్తపరిచారు.

ఈ కలియుగంలో మానవుడు ఆధ్యాత్మికం, ఆధిభౌతికం, ఆదిదైవికం అనే మూడు విధములైన దుఃఖములకులోనై బాధింపబడుతున్నాడు. “దుఃఖశాంతి”లో సుఖదుఃఖాలు దినరాత్రముల వంటివని అవిద్యతొలిగితే దుఃఖం నశిస్తుందని, శరీరం వల్ల కలిగే దుఃఖం ఆధ్యాత్మికం, ప్రాణికోటి వల్ల కలిగే దుఃఖం భౌతికం, ప్రకృతివల్ల కలిగే దుఃఖం దైవికం అని కపిలమహర్షి వచనమని తెల్పినాడు. అందుకు పరమేశ్వరున్ని దుఃఖ శాంతికై ఓం శాంతి ఓంశాంతి ఓంశాంతి అని ప్రార్థించాలని అంటాడు. ఈ మూడు తాపాలు గల సంసారమనే జగత్తులో రక్షణ పొందాలి అంటే సర్వత్రా భగవన్నామస్మరణకు మించిన తరుణోపాయము లేదని, భక్తి యోగమంటే జీవునికి-దేవునికి అనుసంధానంగా ఉపయోగపడే వారధి అనే తత్త్వాన్ని బోధిస్తాడు.

కొందరిని తిలకించినపుడు, కొందరిని పలకరించి నపుడు, కొందరితో కరచాలనం చేసినపుడు, కొందరితో కలిసి తిరిగినపుడు, స్నేహం విలువ తెలుస్తుంది అంటాడు ‘స్నేహం’ అనే వ్యాసంలో. స్నేహాన్ని సంపాదించడం ఒక కళ అంటాడు చెన్నప్పగారు. మాటలే బంగారు మూటలని ‘‘త్యాగశీలత’ అవసరమని, ‘బ్రహ్మచర్యం’ పాటించాలని, ‘కుటుంబ గౌరవం’ నిలుపాలని, మనిషికి అన్నము బలాన్ని కల్గిస్తుందని, ఆయువును పెంచుతుంది. శరీరానికి కాంతిని కల్గిస్తుందని అన్నం ఏడు విధాలనీ, పృధివ్యన్నం, జలాన్నం, తేజోఅన్నం, వాయ్వన్నం, శబ్దాన్నం, బలాన్నం, జ్ఞానాన్నం అని, ఈ అన్నం సాత్వికం, రాజసం, తామసం అని మూడు విధాలుగా, ఈ మూడు రకాలైన అన్నాన్ని భుజించడం వల్ల మనస్సులో సత్త్వగుణం, రజోగుణం, తమోగుణం అనే మూడు రకాలైన గుణాలు ప్రవేశిస్తాయని ‘అన్న మహిమ’ అనే వ్యాసంలో అన్న మహిమ ఎంత గొప్పదో అనుభూతిని వ్యక్తపరుస్తాడు.

మట్టికాని బంగారంకాని రెండు భౌతికమే కనుక ‘సమదర్శనం’ పాటించాలని, కృతజ్ఞులమై జీవించాలని, కుక్కపాలు పంచామృతానికి పనికిరానట్లే పాపాత్ముని డబ్బు మంచికుపయోగపడదని సమాజానికి కనువిప్పు కలిగేలా ఈ వ్యాస సంపుటి విజ్ఞానదాయకంగా ఆధ్యాత్మికతను మనిషిలో పెంపొందించేదిగా ఉంది. ఆధ్యాత్మిక చింతనాపరులు తప్పక చదవవలసిన గ్రంథరాజంలో ‘ఎవరిని ధ్యానించాలి’, ‘యద్భావం తద్భవతి’ ‘సమదర్శనం’, ‘బసవామృతం’, ‘భక్తిసుధ’ లాంటి అమృత తత్త్వమైన ఎన్నో వ్యాసాలు.

‘ఈనాడు’ దిన పత్రికలో 2007-2010 సంవత్సరాల మధ్యకాలంలో ‘అంతర్యామి’ శీర్షికన అచ్చైన ముప్పది రెండు ఆధ్యాత్మిక వ్యాసహారం ఈ ‘సమదర్శనం’. ఇటీవల ఆస్ట్రేలియాలోని తెలుగువారిని ఐక్యపరుచుటలో తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణలో 20 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భములో ‘ఆస్ట్రేలియా తెలుగు సంఘం’ మరియు ఆస్ట్రేలియాలో నివసిస్తున్న తెలుగు వారందరికి ‘శ్రీ నందననామ, ఉగాది శుభాకాంక్షలతో ఈ ‘సమదర్శనం’ వ్యాస సంపుటిని ‘అంకితం’ ఇవ్వడం తెలుగుతనాన్ని తెలుగుదనాన్ని మనసార వంచుకొని ఆస్ట్రేలియాలో పర్యటించిన ఆచార్య మసన చెన్నప్పగారు అభినందనీయులు.

వేదాలను అధ్యయనం చేసి చెన్నప్పగారు వేదాల్లోని ఆధ్యాత్మిక అమృతసారాన్ని వెలికితీసి, కలుశంలో పోసి మానవ మూర్తుల దోసిళ్లలో పెట్టాడు. అందినంత ఆస్వాదిం చండి. పరమాత్ముని సేవలో జీవితం పావనం చేసుకొండి.

చెన్నప్పగారు, ఆధ్యాత్మిక తత్త్వజ్ఞానం కల్గించే ఇలాంటి గ్రంథాలు మరిన్ని అందించాలని మనసార కోరుకుందాం!

**ప్రతులకు:** ఆచార్య మసన చెన్నప్ప
9-76/2, ఉదయ్‌నగర్‌కాలనీ
బోడ్డుపల్, హైదరాబాద్-500 039
సెల్: 9885654381. వెల: 50/-
నవోదయ బుక్ హౌస్, విశాలాంధ్ర అన్ని బ్రాంచీలలో లేదా ఆంధ్ర పరిషత్, తిలక్‌రోడ్డు.



**- రసస్రవంతి, కావ్యసుధ**
9247313488

## సైనికుడు

సరిహద్దులలో ప్రాణాలు ఫణంగాపెట్టి
దేశంకోసం నిరంతరం పోరాడేవారు
సైనికులు దేశానికి రక్షణ కవచాలు

తన వారినందరిని వదిలి
తూటాలకి ఎదురునిలిచేవారు
సైనికులు నిజమైన దేశభక్తులు

దేశం ఏమిచ్చిందని కాక
దేశం కోసమే ఆరాటపడేవారు
సైనికులు నిస్వార్థ దేశభక్తులు

ప్రమాదం అంచున నిల్చుని
పరివారానికి దూరమై యుద్ధం చేసేవారు
సైనికులు విధినిర్వహణ పారాయణులు

నిద్రాహారాలు మాని దేశసేవ చేస్తూనే
ఎవరి ప్రశంసలు ఆశించనివారు
సైనికులు భరతమాత ముద్దు బిడ్డలు

మంచుకొండల మధ్య పహరాకాస్తూ
మరణం ఎదురైనా వెనకడుగువేయరు
సైనికులు జాతికంతటికీ రక్షకులు

అయినవారినందరినీ కోల్పోయినా
మనోనిబ్బరంతో కాపలా కాస్తుంటారు
కఠినంగా వ్యవహరించే సున్నిత మనస్కులు

పండుగ సంబరాలు దూరం చేసుకుని
చొరబాటులు జరగకుండా రక్షణగా ఉంటారు
సైనికులు విశాలహృదయులు

భారతదేశ కీర్తి,ప్రతిష్టలను
నిత్యం పెంపొందించే ధీరులు
సైనికులు నిజమైన మార్గదర్శకులు

ఎన్ని అవాంతరాలు ఎదురైనా
మొక్కవోని ధైర్యంతో
ముందుకు కదులుతారు
సైనికులు నిత్యచైతన్యమూర్తులు

**-సునీత బండారు**
9440671530



## మూడు రంగుల జెండా

మూడు రంగుల జెండా
మువ్వన్నెల జెండా
ముచ్చటగ ఎగరాలి ఆకాశం నిండా.
స్వేచ్ఛా స్వాతంత్ర్యాల పుణ్య భూమి దేశాన
జాతి పిత అడుగుజాడల్లో పయనించాలి మనం
ధైర్యం త్యాగం శాంతికి చిహ్నం మన జెండా
దేశభక్తి నిండుకుంది అందరి గుండెల నిండా.
భిన్నత్వంలో ఏకత్వమని చాటి చెప్పిన జెండా
వీరుల ఆశయాలను నెరవేర్చేలా కదులుదాం.
జైహింద్ జైహిందని నినదించాలి అందరం
భరతమాత ఖ్యాతిని ఖండంతరాలకు చాటుదాం.
జాతీయ పండుగ జాతిని జాగరూకం చేసెను
జెండా పండుగ అందరి ఇంటి పండుగయ్యెను

**-యాదవరం చంద్రకాంత్ గౌడ్**

## మహోజ్వలితుడు...



దూకుడే తన మంత్రం
ప్రత్యక్ష యుద్ధమే తంత్రం

సాహసమే తన ఊపిరి
ఆత్మవిశ్వాసమే ఆయుధం

నిప్పులు చెరుగుతు....
ముందుకు ఉరకడమే తత్వం

కొదమ సింహంలా గర్జిస్తూ....
శత్రు గుండెల చీల్చడమే ధ్యేయం.

కర వాలంలా మెరుస్తూ...
బానిస సంకెళ్లు తెంచడమే కర్తవ్యం.

అగ్నిక్షిపణిలా బగ్గుమంటూ...
బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూల్చడమే లక్ష్యం

“జైహింద్” నినాదంతో...
యువతలో పోరు “సెగ” రగిల్చిన
నవయుగ “జోష్”...!

“ఆజాద్ హింద్ ఫౌజ్”తో...
ఆంగ్లేయుల గడగడలాడించిన
మిలిటరీ “బాస్”...!
అతడే...!
నేతాజీ సుభాష్ చంద్ర బోస్.

పౌరుషాల ఉగ్గుపాలు పట్టి
ఉద్యమాలకు ఊపిరిలూదిన విప్లవుడు.

దేశ స్వాతంత్ర్యం కోసం
అలుపెరుగని “పోరు” సల్పిన యోధుడు.

జాతికి జీవితం అర్పించిన త్యాగధనుడు
మన నేతాజీ సుభాష్ చంద్రుడు.

ఆ మహనీయునికి “మరణం” లేదు
ఆ అస్తిత్వం “నిష్క్రమణం” కాదు.

ఆ కారణ జన్ముడు నడయాడిన
నేలను గుండెలకు హత్తుకుందాం:

అపర దేశ భక్తుడి అడుగు జాడల
అంకిత భావంతో అనుసరిద్దాం

ఆ మహోజ్వలితునికి...
జాతి జాతిగా శిరస్సు వంచి
నమస్కృతులు సమర్పిద్దాం
(23 జనవరి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా అక్షరాభిషేకం)

**- కోడిగూటి తిరుపతి**
9573929493

## పుర రేసులో కాసుల గుర్రాలు

పురపోరుకు తెర లేచే
నగరపాలికకు నగారా మోగే
కాసుల గుర్రాలే రేసులో నిలిచి
నికార్సయిన మద్యం పారించి
కులాల కుంపట్లు రగిలించి
మతాల మర్యాదల్ని మంటగలిపి
ఓట్ల చలి కాచుకునే పాట్లు !

కాసుల రాసులు కుమ్మరించి
ఓట్ల గుట్టల్ని పోగేసుకొని
నోటుతో ఓటు నడ్డి విరిచి
ఐదేళ్ల అక్రమాల ద్వారాలు తెరిచి
నగరాన్ని నరకకూపంలా మార్చి
పౌరుల పౌరుషాన్ని అనిచి
రాజ్యమేలే చెత్త చేతులు
చేజిక్కించుకుంటాయి సీట్లు !

చేతులు కాలక ముందే ఓటు పట్టుకొని
స్వస్తిక్ ముద్రను సంకనెట్టుకొని
నిజాయితీనే కరవాలం చేసుకొని
కాసుల కేటుగాళ్లను కాటు వేసి
పురనగరపాలికల పల్లకీలో
నిస్వార్థ సేవాహస్తాల్ని ఊరేగించి
నగరమంతా పచ్చతోరనాలు కట్టి
పురమంతా పున్నమి చంద్రుని నీడన
తళతళ ముత్యంలా మెరిసి మురిసి
పంచవర్ణ ప్రగతి రథం పరుగులిడి
పట్టణాల్ని పట్టభిషేకం చేయాలె !



**-డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి**
99497 00037

## చెక్కిన చలి శిల్పం

ఆకాశం అంచున
పరిచిన చీరె
పొగమంచు చాటున
చలి శిల్పాన్ని
చెక్కుతూ ఉంటుంది

ఉలి పడ్డ ప్రతిసారి
సూర్యడి కిరణాలు
కన్నీళ్ళు చుక్కలుగా
మారి కంబళి కోసం
వెతుకులాట !

వెన్నెల కురుస్తున్న
సంధ్యా కాలం
మబ్బుల గాలుల
పుప్పొడి రాలుస్తోంది!

బద్ధకంగా ఉదయిస్తున్న
మనసు పొరలు
ఏ రంగుల గాలికి
ఆకర్షణగా మారి
జారిపోతూ కొత్త బాధలను
ప్రవేశింప చేస్తుందో..

తట్టుకోలేని తనువులు
చెప్పుకోలేని బాధలు
చలిపై ఉలి పడి
తంటాలు చేస్తోంది
చెక్కిన శిల్పమయ్యింది



**-పగిడిపల్లి సురేందర్ పూసల**
9290701508

## సంక్రాంతి

పవిత్రమైన
పుణ్యకాలం
ఉత్తరాయణంలో

దగ్గరనుండి
భాస్కరుడు
మకరరాశి లోకి
సంక్రమించిన రోజే
సంక్రాంతి.

ధన ధాన్యాలు
ఇంటిలో చేరగా
అంతులేని
ఆనందం

సకల సంతోషాన్ని ఇచ్చే
ముంగిట ముచ్చటైన
ముగ్గులు

భగవత్ కీర్తనలు
గొబ్బిళ్ళతో
భోగి మంటల
ఆనంద ఆటల సంబరాలు.

కొత్త పెళ్ళి
జంటల కు
గౌరవమర్యాదలు.

హరిదాసుల
హరికీర్తనలతో
వీధి సంచారాలు.

దూడు బసవన్నలకు
దండం పెట్టు..
ఆటల విన్యాసాలు

కోడి పందేముల
వినోదాలు.

భోగి,సంక్రాంతి
కనుమ పండుగలు.



**- యెల్ది సుదర్శన్ పద్మశాలి**
సెల్: 9892411067

## సమర భేరి...

సంయమనం పదునైన ఆయుధం
తలుపులు బిగిస్తే పిల్లి కూడా పులౌతుంది
ఏదన్నాఅది ప్రయోగించనంతవరకే
ఏవిషయంలోనైనా తాడు తెగేంతవరకే
అర్థం పర్థంలేని కవ్వింపుల అంతుచూసేంతవరకే
పంతాలు పట్టింపులకు బతుకు బలవనంతవరకే
శాంతసాగరులైనా చెలియలికట్టదాటనంతవరకే
సంయమనం సహనానికి చివరి మెట్టు
నూరుతప్పులవరకూ సంయమనంచూపే
శిశుపాలుని వధించాడు శ్రీకృష్ణపరమాత్మ.
ఆంగ్లేయుల దమననీతి ఎదురించటంలో
భరతమాత దాస్యవిమోచనా సాధనలో
స్వాతంత్ర్యపోరాటం లో ఆయుధమైంది
వరమైంది బాపూజీ చూపిన అహింసా మార్గం.
పదేపదే సరిహద్దు రేఖ ను ఆక్రమిస్తూ
అతిక్రమణలు ఉల్లంఘించి సవాలుచేస్తుంటే
ఒక్కసారిగి విరుచుకుపడి భారతసేన
కార్గిల్ పోరులో విజయపతాకం ఎగురవేసింది.
సంస్కృతి సంప్రదాయాలు విస్మరించి
నైతికంగా మనిషిదిగజారిపోతుంటే
సమాజం నిస్సహాయంగా చూస్తూ ఊరుకోదు
సమయం చూసి సమరభేరిమ్రోగిస్తుంది



**--డాక్టర్ చక్రపాణి యిమ్మిడిశెట్టి**
9849331554

## ఓటరన్నా..జెర్ర పైలం!.

ఓటరన్నా...!
ప్రలోభాల వలకు చిక్కకు
ప్రగతిని దూరం చెయ్యకు

నోటుకు “ఓటు” అమ్మకు
అవినీతికి “చోటు” ఇవ్వకు

డాబుసరి మాటకు పొంగకు
డబ్బుకు మద్యానికి లొంగకు

అనర్హుకి “పట్టం” కట్టకు
ఐదేళ్ల “శని” నెత్తికి ఎత్తుకోకు

ఇకనైనా...
వాస్తవాలు గుర్తించు
విజ్ఞతను ప్రదర్శించు
నిజాయితీకి స్థానం కల్పించు
సచ్ఛీలతకు సాయం అందించు
సక్రమంగా “ఓటు” వినియోగించి
సమర్థునికి “పీఠం” అప్పగించు
ప్రజాస్వామ్య విలువల పరిరక్షించు



**-కోడిగూటి తిరుపతి**
9573929493

## పాజన్-ఫ్యాషన్

ప్రజల కష్టాలను తీర్చడానికి
నిరంతరం కృషి చేయడం
ఒకప్పటి నాయకులకు ‘పాజన్’!

ప్రజలకు ఉన్న నానా కష్టాలకు తోడుగా
వేడి నీళ్లకే వేడినీళ్ళు ఇచ్చినట్లుగా
మరిన్ని కష్టాలను కానుకగా ఇవ్వడం
ఇప్పటి నాయకుల ‘ఫ్యాషన్’!



**- రఘువర్మ**
సెల్: 9290093933

## జై స్వచ్ఛ భారత్!

చట్ట సవరణలవసరం లేదన్న
‘శేషన్’ లెక్కడ?
అయిదడుగుల నిష్టాద్రష్టులు
నిజాయితీకి పొడగరులైన
‘లాల్ బహదూర్ శాస్త్రు’లెక్కడ?
‘స్వచ్ఛ భారత్’ను పునర్నిర్మించే
రాజ(కీయ) ‘హంస’లెక్కడ?
పుణ్యనదుల పుట్టింట్లో
‘గంగాజల’ శుద్ధి జరిగేనా?
కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు
ఆవిరిలా విస్తరించిన అవినీతి జలగ వదిలేనా?
అధికార పీఠమెక్కింది అరాచకం
కోరలు చాస్తుంది అధికార వ్యామోహం
కాల్చుడం మరిచింది నిప్పు
అటకెక్కింది నిజాయితీ

పగిలిన అద్దంలా
నిర్వీర్యమైంది యంత్రాంగం.
జిత్తులమారి నక్కైనా జంకుతుంది
గొర్రెల మందపై దూకడానికి.
కట్టడి చేయొచ్చు కలిసికట్టుగా ప్రజలుంటే
కాలకూట కర్కోటకులనైనా.
పౌర సమాజంలో మార్పు
సమూలంగా వస్తే తప్ప
మొక్కుబడి మోక్షమే గతి.
వెరవద్దూ.. వెన్ను చూపోద్దూ
శీఘ్రమే సర్వ ప్రక్షాళన ప్రాప్తిరస్తు.
జై స్వచ్ఛ భారత్!



**-ఆచార్య కదారు వీరారెడ్డి**
9392447007

## పుర ఎన్నికల సంబరం... !

అదీజేస్తం అన్నీ జేస్తం
అరచేతిలో స్వర్గం చూపుతం
మందు వుంది మనీ వుంది
మార్బలాల శక్తి చాలావుంది..!

పనులన్నీ గెలిచాక చేస్తాం
అందాక రంగులు మెడలో..
వేస్తాం!మద్యం మనీలిస్తాం
మరువక మాకు ఓటేయండి!

ఓటరులారా!
వాగ్దానాలకు లొంగకండి
విందు చిందువినోదాలకు
లొంగకండి పొంగకండి...
మహాకవి కాళోజి గారి మాట
ఏపార్టి కాదు ఏపాటి వాడని
మంచివాడికే ఓటెయ్యండి !

అందరికి అందుబాటులో
ఆసరాగా సదా వుండాలి
పుర సమస్యలు చిత్తశుద్ధితో
తన బాధ్యతగా పరిష్కరించాలి!
అప్పుడేపురపాలికప్రజాకళ్ళలో
ఆనందం తాండవిస్తోంది...
ప్రజాస్వామ్యంపరిమళిస్తుంది!!!

**-శ్రీమతి చింతోజు పద్మావతి**
పెద్దపల్లి, నాగర్ కర్నూల్.

## ..ఓటుకేది సాటి..

ఓటు కోసం నోటు
నోటు లేని ఓటు
మనసులో చోటు
కారాదు పొరపాటు!!

పిలుచును నిను సారా
పడకుము ఆ చెర
పలుకుము మనసారా
నీకున్నది ఆత్మసాక్షిరా!!

తాయిలాలకు లొంగకు
స్వాభిమానము చంపకు
ఆత్మ నెపుడు హింసించకు
నీ శ్రమే దారిచూపు నీకు!!

ఓటు కోసమే పాట్లు
చెప్పునెన్నో మాటలు
ఎన్నికల గాలానికి
చిక్కి చిక్కుల్లో పడకు!!

జాగ్రత్త ఓటరు
చాలా విలువ నీ ఓటు
తూగదేది ఓటుకు
నీకు నీవే సాటి!!

వృధా చేయకుమెపుడు
నీతినిజాయితికే నీ ఓటు
చెడును చెండాడేటి
నీ చేతి పవిత్ర ఆయుధం మరి!!



-డా.చీదెళ్ళ సీతాలక్ష్మి
9490367383.

## నిజాలు!

అందరికీ సూరీడు-
అంధులకూ బంధువై చేతికర్రగా.
వ్యక్తులు అశక్తులే -
సింహ భాగ వ్యవస్థ జూలు విదిల్చినప్పుడు.
పునరుజ్జీవిస్తాయి బంధాలు-
సోషల్ మీడియాను బొందబెడ్తే.
పరిష్కారాలు దొరుకుతాయి-
పరిసరాల్లో..ప్రయత్నిస్తే...మరణం మినహా.
కవిత కడు ముక్తసరే-
అర్థం యధార్థం...అంతరార్థం అపారం.
మనుషులకోసం మాత్రమే-
కుల మత ‘శబ్దాలకూ’ తావులేని సమాజం.
కులం మలం మతం పంకం-
వద్దనుకుంటూ.. వొంటికి పూస్కొనే ప్రబుద్ధులం.

సంలీనమైన ప్రతిక్షణం-
దేహత్యాగం..ఆత్మ యోగం.
కాదేదీ కాంతకసాధ్యం-
ఆటో నడపడం, ఇల్లుగడపటం.
మానవతకు మతమెందుకు-
మనిషి పశువై పెట్రేగేతంతుకు.
మతం మహితమే-
మార్పిడి మాయోపాయాలే హేయం.
గుడిసె చూరు కన్నీరు-
ఒడ్వనే ఒడ్వదు.,ఎంతెత్తిపారబోసినా.



**-డా॥గొల్లపెల్లి రాంకిషన్**
9849693324.

జిల్లా సంఘమైనా...

# తెలుగు రచయితలందర్నీ ఒకే వేదికపైకి తీసుకొచ్చే 'ప్రరసం'

రచయితలు చాలామంది ఉంటారు. కాని వారందరూ సంఘటితమైతేనే సమాజానికి మరింత ప్రయోజనం చేకూరుతుంది. రచయితల కలయికంటే ... ఒకరి భావాలు మరొకరు ఇచ్చుపుచ్చుకునే ధోరణిలో, సీనియర్ల నుండి సుశిక్షణ పొందటం ద్వారా వర్ధమాన రచయితలు వారిలో ఉన్న సృజనాత్మకతను మరింతగా మెరుగుపరుచుకోవడానికి వీలవుతుంది. సమాజానికి ఉపకరించే రచనలు రచించడం ద్వారా రచయితగా ప్రజల మనస్సులలో చిరస్థాయిని పొందగలుగుతాడు, జాతి గొప్పదనాన్ని ముందుతరాలకి అందించినవారూ అవుతారు. అంతేకాకుండా రచయిత చేసిన విశేష కృషికి, వారిలోఉన్న సృజనాత్మకశక్తిని గుర్తించి రచయితల సంఘాలు ఇచ్చే పురస్కారాలు రచయితలను మరింత ఉత్సాహపరిచి మరిన్ని విలువైన రచనలు చేయడానికి దోహదపడతారు. కాని చాలా సంస్థలు సాహితీకారుల జన్మదినాలు, వర్ధంతుల సభలు, పుస్తకావిష్కరణ సభలకే పరిమితమైపోతున్నాయి తప్పించి రచయితల ప్రయోజనాలు పెంపొందించే దిశలో పయనించడం లేదు. విశ్వమానవ సౌభ్రాతృత్వం కాంక్షించే రచయితలు స్థానిక, జిల్లా సంఘాలకే పరిమితమైపోయి తమ ఉనికిని తమ ప్రాంతం వరకే పరిమితమైపోయి ఇతర ప్రాంతాలకు పరిచయం కాకుండా మరుగున పడిపోతున్నారు. కాని తెలుగు రచయితలందర్నీ ఒక వేదిక మీదకి తీసుకువచ్చే.. మహాసభలు నిర్వహించే సాహిత్య సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో బహు అరుదుగానే ఉన్నాయన్నది చెప్పుకోవాలి. అలా అరుదుగా ఉన్న ఒకటి రెండు సంస్థలలో 'ప్రకాశంజిల్లా రచయితల సంఘం' ప్రథమ వరసలో నిలుస్తుందన్నది... వారు ప్రతి రెండేళ్లకీ నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి రచయితల మహాసభల కార్యక్రమాలే నిదర్శనం.

సంఘ కార్యకలాపాలను క్లుప్తంగా సంగ్రహిస్తే- 1962లో కొందరు స్థానిక కవులు సంఘంగా ఏర్పడాలనే తలంపుతో తొలుత 16-4-1966లో 'ఒంగోలు తాలుకా రచయితల సంఘం'గా ఆవిర్భవించింది 'ప్రరసం'. రొండా నారపరెడ్డి గౌరవాధ్యక్షులుగా, నాగభైరవ కోటేశ్వరరావు అధ్యక్షులుగా, యం.వి.యస్. శర్మ ముఖ్య సలహాదారునిగా, ఈమని దయానంద్ కార్యదర్శిగా, మల్లవరపు జాన్ కోశాధికారిగా ఒక కార్యవర్గం ఏర్పడి కొన్ని సాహిత్య కార్యక్రమాలు తరుచుగా నిర్వహించేవారు. 2-2-1970న ఒంగోలు జిల్లా ఏర్పడిన తర్వాత 'ఒంగోలు జిల్లా రచయితల సంఘం'గా కార్యవర్గం పేరు మార్చి నాగభైరవ కోటేశ్వరరావుగారి సారధ్యంలో సాహిత్య సభలు మరింతగా ఊపందుకున్నాయి. 2-5-1972న ఒంగోలు జిల్లాను ఆంధ్రరాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుగారి పేరుతో 'ప్రకాశం జిల్లా'గా మార్చిన తదుపరి అప్పటి వరకూ 'ఒంగోలు జిల్లా రచయితల సంఘం'గా పిలవబడుతున్న సంఘం 'ప్రకాశం జిల్లా రచయితల సంఘం'గా మారింది. అప్పటి నుండి జిల్లా పరిషత్ అధ్యక్షులు, శాసనసభ్యులు, ఇతర సమితి ప్రెసిడెంటులు సహకారంతో సంఘం సాహిత్య కార్యక్రమాలతో కొత్త రూపు సంతరించుకున్నది. 1974 జనవరి 12, 13, 14 తేదిలలో ప్రకాశంజిల్లా రచయితల సంఘం ద్వారా అభ్యుదయ రచయితల సంఘం ప్రథమ మహాసభలు ఒంగోలులో జరిగాయి. డా॥ సి.నారాయణరెడ్డి, దాశరథిలకు సువర్ణాభిషేకం ఈ సభలలో జరుపగా- సాహితీ దిగ్గజాలు ఆరుద్ర, మాల్లారెడ్డి, అనిసెట్టి, రామలక్ష్మి, మోదుకూరి జాన్సన్, చా.సో, ఆవంత్స మొదలగు కవులూ పాల్గొన్నారు. 1985 సెప్టెంబర్ 14, 15 తేదిలలో ప్రకాశంజిల్లా రచయితల సంఘం చీరాలలో ద్వితీయ మహాసభలు నిర్వహించింది. ఈ సభలలో ఆరుద్ర షష్టిపూర్తి 'తెనుగులెంక' తుమ్మలకు సహస్రచంద్ర దర్శనోత్సవం జరిపింది. జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుంచి కవులు, రచయితలు వచ్చి సభలలో పాల్గొన్నారు. 1999 జనవరి 8, 9, 10 తేదిలలో ప్రరసం ఒంగోలులో రజతోత్సవాలు- తృతీయ మహాసభలు జరిగాయి. ఈసభలలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు డా॥ నాగభైరవ కోటేశ్వరరావుకు జ్ఞానపీఠ్ అవార్డుగ్రహీత డా॥ సి.నారాయణరెడ్డి చేతులు మీదుగా 'కనకాభిషేకం' ఘనంగా జరిపారు. ప్రముఖ కవులు డా॥ జి.వి.సుబ్రహ్మణ్యం, డా॥ ఎం.ఎస్.రెడ్డి, కె.శివారెడ్డి, అద్దేపల్లి రామమోహనరావు, పాపినేని శివశంకర్, ధర్మారావు, మిరియాల, డా॥ రామమోహనరాయ్, మధురాంతకం, డా॥ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, వెన్నెలకంటి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజతోత్సవ సంచికను సంఘం ప్రచురించింది. అప్పటివరకూ తన పలుకుబడితో సంఘ కార్యకలాపాలను నిర్వహించిన డా॥ నాగభైరవ కోటేశ్వరరావు తనకు ఓపిక తగ్గిన కారణంతో సంఘ బాధ్యతలను 1999 జనవరి 10న బి.హనుమారెడ్డిని అధ్యక్షునిగా ప్రతిపాదించి సంఘంచేత ఆమోదింపచేసింది. డా॥ భూసురపల్లి వెంకటేశ్వర్లు కార్యదర్శిగా పలువురి కవులు, రచయితలతో నూతన కార్యవర్గం ఏర్పాడింది. 22-2-1999న సంఘం 122/99 సొసైటీగా రిజిష్టరు కాబడింది. అప్పటినుండి పుంఖాను పుంఖాలుగా ఈ జిల్లా రచయితల సంఘం నుండి పుస్తక ప్రచురణలు వెలువడ్డాయి. చీరాల, మార్కాపురం, ఉలవపాడు, అద్దంకి, కనిగిరి ప్రాంతాలలో సాహిత్య సభలు, సమ్మేళనాలు జరిగాయి. సంఘం ఆధ్వర్యంలో ఆకాశవాణి, దూరదర్శన్‌లలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. 2000సంవత్సరంలో డా॥ సి.నారాయణరెడ్డి సమగ్ర సాహిత్యం 3 మరియు 4 సంపుటాలు వెలువడ్డాయి. 2002లో విశాలాంధ్ర స్వర్ణోత్సవాలు సందర్భంగా కవిసమ్మేళనం జరిగింది.

2003 జనవరి 10, 11, 12 తేదిలలో సంఘం ఒంగోలులో 4వ రాష్ట్రస్థాయి రచయితల మహాసభలు 330 పైచిలుకు ప్రతినిధులతో జరుపుకున్నది. ఈ సభలలో నూతన కార్యదర్శిగా పొన్నూరు వేంకటశ్రీనివాసులును సంఘం నియమించుకున్నది. 2003లో 88 మంది కవయిత్రులతో మహిళా కవిసమ్మేళనం ఓల్గా, శ్రీలతల వంటి ప్రముఖులతో జరుపుకోగా, 2004లో జిల్లాలోని పద్యకవులతో 'పద్యప్రకాశం' సంకలనం వెలువరిచి చెన్నైలో తమిళనాడు గవర్నర్ పి.యస్. రామమోహనరావుచే రాజభవన్‌లో ఆవిష్కరింపచేసి పద్యానికి ప్రకాశం కావించింది. అద్దంకిలో తవ్వకాలలో దొరికిన 'తరువోజ' పద్యశాసనమును గుర్తించి సృజన సాహితీ సహకారంతో ఆ శాసన ప్రతికృతిని చెన్నైలో తయారుచేయించి 2005న ఒక స్తూపం కట్టించి ప్రరసం స్థాపన చేయించడం తెలుగు సాహిత్యరంగానికి ఒక గర్వకారణం. అంతటితో ఆగకుండా తరువోజ ఛందస్సులో పద్యాలను ఆహ్వానించి 125 మంది పద్యకవుల పద్యాలను "తరువోజ" పద్యాల సంకలనం ప్రచురించి పద్య సుగంధాన్ని తెలుగుజాతికి అందించే కృషి సల్పింది ప్రరసం.

2006లో మాతృభాష పరిరక్షణలో భాగంగా రాష్ట్రస్థాయి శతాధిక కవిసమ్మేళనం, 2007 జనవరి 5,6,7 తేదిలలో "తెలుగు లోగిలి" వేదికగా 5వ రాష్ట్రస్థాయి మహాసభలు 1500మంది కవులు, రచయితలతో అత్యంత భారీగా నిర్వహించింది. 2008లో 'తెలుగుభాషా సంస్కృతి చైతన్యయాత్రలో భాగస్వామ్యం పంచుకున్న ప్రరసం, 2009 జనవరి 5,6,7,8,9 తేదిలలో 'సాహితీ పంచమి' కార్యక్రమాన్ని సాహితీప్రముఖుల ఉపన్యాసాలతో హోరెత్తించగా, 2010 జనవరి 8,9,10 తేదిల్లో 6వ రాష్ట్రస్థాయి మహాసభలు 2000 మంది ప్రతినిధులు, పురప్రజల సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించుకున్నది.

2010లో 'న్యాయస్థానాలలో తెలుగు వాడకం'పై సదస్సు, 2011లో 'సాహితీ సంక్రాంతి', కథ, కవిత్వం, విమర్శలపై వర్ధమాన రచయితలకు వర్క్‌షాపు నిర్వహణ, 2012లలో ప్రరసం- డల్లాస్ (అమెరికా) సంయుక్త ఆధ్వర్యంలో 'ప్రకాశంజిల్లా ప్రాభవం' కవితల పోటీలు, 2013 ఫిబ్రవరి 8, 9, 10 తేదిలలో 'తెలుగు సౌరభం' 7వ రాష్ట్రస్థాయి మహాసభలు, 2014లో 'సాహిత్య త్రిభువనం' వంటి ఎన్నో... మరెన్నో సాహిత్యసభలను ఘనంగా నిర్వహించింది ప్రరసం.

2016లో జనవరి 8,9,10 తేదిలలో 'స్వర్ణోత్సవాలు' ఘనంగా ఏర్పాటుచేసి 'తెలుగు లోగిలి' పేరుతో 100మంది సాహిత్యకారులతో వ్యాససంకలనం వెలువరించి భవిష్యత్ తరాలకు తెలుగు సాహిత్య ఆనవాళ్లను గంథ్రస్తంగా అందించింది ప్రరసం. ఈ దశాబ్ది ప్రారంభమైన 2020 సంవత్సరమైన నేడు 9వ రాష్ట్రస్థాయి రచయితల మహాసభలు జనవరి 17, 18, 19 తేదిలలో నిర్వహించడానికి సన్నద్ధమవుతోంది. ఒక జిల్లా రచయితల సంఘమై, ఇంత సాహిత్య కృషిని సల్పిన ప్రరసం రాష్ట్రస్థాయి మహాసభలు అని చెబుతున్నప్పటికీ జాతీయస్థాయిలో పలు రాష్ట్రాలలోని కవులను, రచయితలను సైతం ఆహ్వానించి మహాసభలలో సముచిత గౌరవాన్ని కల్పించబడడం అన్న విషయం తరుచుగా ఈ సభలకు వెళ్ళినవారికి మాత్రమే తెలుస్తుంది. కొన్ని సాహిత్య సంస్థలు జాతీయస్థాయి, ప్రపంచ స్థాయి సభలు నిర్వహిస్తున్నామని మాటకి చెప్పుకుంటారుగాని కనీసం తమ జిల్లాలోని.. పక్క జిల్లాలోని కవులను కూడా పిలిచిన పాపాన పోయిన దాఖలాలు ఇటీవలే సాక్ష్యాలతో సహా బుజువైవున్నాయి. కాని ప్రకాశం జిల్లా రచయితల సంఘం తమ జిల్లాలోని కవులను ప్రోత్సహించడంతోపాటు, ప్రకటించినది రాష్ట్రస్థాయి సభలని అంటున్నప్పటికీ జాతీయస్థాయిలో కవులు, రచయితలను ఆహ్వానిస్తూ, సభలలో సముచిత స్థానమిచ్చి గౌరవించుకోవడం నిజంగా మిగతా సంఘాలకి ఆదర్శంగా నిలుస్తోంది. సభలకొచ్చిన ప్రతినిధులను పలకరించడం మొదలుకొని, భోజన వసతి సౌకార్యాల గురించి ఆరా తీస్తూ మరింత శ్రద్ధ తీసుకోవడం సాటి సాహితీవేత్తలపై తమకున్న ఆత్మీయమైన మర్యాదలను తేటతెల్లపరుస్తున్నది.

(జనవరి 17,18,19 తేదిలలో 'ప్రరసం' 9వ రాష్ట్రస్థాయి మహాసభల సందర్భంగా)-

-చలపాక ప్రకాష్
సెల్: 9247475975


సభలను ప్రారంభిస్తున్న అతిథులు.

# రచయితలు వర్తమానంలో జీవించాలి!

- ప్ర.ర.సం. రెండవ రోజు సభల్లో వక్తలు
- కవులు రైతుల పక్షాన పోరాడాలి!
- కాలానుగుణంగా భాష మారాలి!

రచయితలు, కవులు గతాన్ని గుర్తుంచుకొని, వర్తమానంలో జీవిస్తూ రాబోయే తరాలను ముందుకు నడపే సాహిత్యాన్ని, సృష్టించాలని ప్రముఖ కథా రచయిత, అ.జో.వి.భో ఫౌండేషన్ ప్రతిభామూర్తి పురస్కార గ్రహిత విహారి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆంధ్రకేసరి విద్యాకేంద్రం ప్రాంగణంలో ప్రకాశం జిల్లా రచయితల సంఘం రాష్ట్ర మహాసభలు రెండవరోజు సాహితీ సదస్సులో విహారి "తెలుగు కథల్లో సాంఘిక జీవనం అంశంపై ప్రసంగించారు. సమకాలీన సామాజిక జీవితాన్ని తెలుగు కథా రచయితలు అద్భుతంగా చిత్రించారన్నారు. చదువుల పరుగు పందెంలో ఓడిపోతున్న పిల్లల దయనీయ జీవితాన్ని, అంతరించిపోతున్న నైతిక విలువలు గురించి రైతులకు జరుగుతున్న అన్యాం గురించి మరింత విస్తృతంగా కథలు రావాలన్నారు.


సభలో ప్రసంగిస్తున్న పెనుగొండ లక్ష్మీనారాయణ.


సభలో ప్రసంగిస్తున్న సోమేపల్లి వెంకటసుబ్బయ్య.

"తెలుగులో రైతు కవిత్వం" అంశంపై ప్రముఖ కవి యం.వి.రామిరెడ్డి ప్రసంగించారు. ప్రపంచంలో వివిధ వస్తువులు కనిపెట్టిన వాళ్ళను గుర్తించి, గౌరవించిన సమాజం,నాగలి కనిపెట్టిన రైతును గుర్తించకపోవడం దురదృష్టకరమన్నారు. వ్యవసాయం ఓ గొప్ప సృజనాత్మక కళ అని అభివర్ణించారు. రైతును మించిన త్యాగమూర్తి సృష్టిలో మరొకరులేరన్నారు. ప్రకాశం జిల్లా కవులు నాగభైరవ, హనుమారెడ్డి, బీరం సుందరరావు, మంచికంటి, కాట్రగడ్డ తదితరులు రైతుల సమస్యలను కవిత్వీకరించారన్నారు. త్రిశంకు స్వర్గంలో వున్న అమరావతి రైతుల స్థితిని కవులు లోకానికి తెలియచేయాలన్నారు.

ప్రముఖ రచయిత, విరసం నేత వి.చెంచయ్య రైతుల శక్తి రైతులకు తెలియదన్నారు. ఈ బలహీనతనే అటు ప్రభుత్వం, ఇటు వ్యాపారవర్గాలు సొమ్ము చేసుకుంటున్నాయ న్నారు. రైతు గొప్ప ప్రకృతి ప్రేమికుడన్నారు. రైతు జీవితాన్ని వాళ్ల భాషా, సంస్కృతులను కవులు తమ రచనల ద్వారా లోకానికి చెప్పాలన్నారు.కార్యక్రమానికి అ.ర.సం. జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మి నారాయణ అధ్యక్షత వహించారు. ప్రరసం, అరసం రెండూ 1970 నుండి సోదర బంధంతో కొనసా గుతున్నాయన్నారు. ప్రరసం వివిధ సామిత్య కార్యక్రమాలతో కవి సమ్మేళనా లతో గత 50 యేళ్ళుగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిందన్నారు.

కార్యక్రమానికి సంఘం కార్యదర్శి పొన్నూరి వెంకట శ్రీనివాసులు, ట్రెజరర్ వై. కొండారెడ్డి, ప్రరసం సభ్యులు నిర్వ హించారు.

అనంతరం జరిగిన కవయిత్రుల ప్రత్యేక కవి సమ్మేళనంలో పాతూరి అన్నపూర్ణ, వేలూరి సుదారాణి, పాలపర్తి జ్యోతిష్మతి, సింహాద్రివాణి, పెంట్యాల గాయత్రి, అన్ను విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక కవి సమ్మేళనంలో కె.యస్వీ. ప్రసాద్, పి. లక్ష్మణరావు, ఎ.కె. ఖాన్, వై. షాజహాన్, సత్యనారాయణ, ఎస్.వి. రామదాసు, కటకం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. కవులను సంఘం పక్షాన సత్కరించారు.

ద్వితీయ సదస్సుకు ప్రముఖ కవి సోమేపల్లి వెంకటసుబ్బయ్య, అధ్యక్షత వహించారు. ప్రరసం రాష్ట్రంలోని ఉత్తమ సాహితీ సంస్థగా ప్రశంసలందుకుంటుందన్నారు. "పోతన కవిత్వంలో స్త్రీ పాత్రలు" గురించి డా॥ అయ్యగారి సీతారత్నం, "అభ్యుదయ కవిత్వం అస్థిత్వం" గురించి ఆచార్య మేడేపల్లి రవికుమార్ సోదాహరణ ప్రసంగం చేశారు.ప్రముఖ రచయిత రమ్యహారతి సంపాదకులు చలపాక ప్రకావ్ విశిష్ఠ అతిథిగా ప్రసంగించారు.

అనంతరం ప్రరసం కార్యవర్గ సభ్యులను అధ్యక్షులు హనుమరెడ్డి సత్కరించగా, హనుమారెడ్డిని సంఘ సభ్యులు ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో ఒంగోలు శ్రీ నళినీ ప్రియ కూచిపూడి నృత్య కళానికేతన్ బాల బాలికల ప్రదర్శన ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. శివకుమారి ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శనను ప్రేక్షకులు కొనియాడారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు.

ప్రరసం రెండు రోజుల సభల్లో పాల్గొన్న హనుమరెడ్డి ఆదివారం తెల్లవారు ఝామున గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. అధ్యక్షులు సత్తికొండ సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాశ్, నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షులు టి అరుణ, నవ్యాంధ్ర రచయితల సంగం ఉపాధ్యక్షులు శ్రీ రామకవచం సాగర్, నాగభైరవ కళాపీఠం అధ్యక్షులు డా॥ నాగభైరవ ఆదినారాయణ, కళామిత్ర మండలి అధ్యక్షులు డా॥ నూనెఅంకమరావు, మాజీ వాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, కె.పి. కొండారెడ్డి, ధారా సాంబయ్య, సిడిసిసి బావు మాజీ చైర్మన్ మేదర్‌మెట్ల శంకరారెడ్డి, మాదిగా కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కనకారావు మాదిగ, ప్రకాశం జిల్లా రచయితల సంఘం నూతన అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, కోశాధికారి యత్తపు కొండారెడ్డి, పలువురు పట్టణ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనకు భార్య కొడుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సోమవారం ఉదయం 11 గం॥లకు విఐపి రోడ్‌లో ఆయన స్వగృహం నుండి అంతిమయాత్ర నిర్వహించారు. కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు 79 సం॥రాల రాష్ట్ర ప్రభుత్వం నుంచి గిడుగు భాషా పురస్కారం అందుకున్నారు.

- 'నేటినిజం' ప్రత్యేక ప్రతినిధి


హనుమారెడ్డిగారి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రముఖులు.

